


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 16-07-2021 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 262 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### పార్లమెంట్‌లో

# విశాఖ ఉక్కుపై పోరాడతాం

**పార్లమెంట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై సభ్యులకు వైఎస్ జగన్ దిశానిర్దేశం**



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసింది. ఈ భేటీకి పార్టీ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు హాజరయ్యారు. పార్లమెంట్ సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై సభ్యులకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. విశాఖ ఉక్కు, కృష్ణా జలాలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చ జరిపారు. భేటీకి ముందు ఎంపీ మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, పార్లమెంట్‌లో విశాఖ ఉక్కుపై పోరాడతామన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని కోరతామని తెలిపారు. కృష్ణా జలాలపై ఇరురాష్ట్రాల మధ్య వివాదాన్ని పరిష్కరించాలని కోరతామని పేర్కొన్నారు. దిశ చట్టం ఆమోదం, రాష్ట్ర అంశాలను ప్రస్తావిస్తామని ఎంపీ మిథున్‌రెడ్డి అన్నారు.

## థర్డ్ వేవ్‌పై డబ్ల్యూహెచ్‌వో చీఫ్ హెచ్చరిక!

జెనీవా: కరోనా డెల్టా రకం కేసులు పెరిగిపోతుండటంపై డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ అధనోమ్ ఆందోళన వ్యక్తంచేశారు. దురదృష్టవశాత్తు మనమిప్పుడు థర్డ్ వేవ్ ప్రారంభంలో ఉన్నామంటూ హెచ్చరించారు. డెల్టా రకం వ్యాప్తికి తోడు సామాజిక కార్యకలాపాలు పెరగడం, ప్రజారోగ్య చర్యల్ని సరిగా పాటించకపోవడం, ప్రభుత్వాలు ఆంక్షలను సడలించడం వల్ల కేసులు, మరణాలు పెరుగుతున్నట్టు వ్యాఖ్యానించించారు. ఐరోపా, ఉత్తర అమెరికాలో వ్యాక్సినేషన్ రేటు

తరువాయి 2లో..

# కరోనా కట్టడిలో యూపీ భేష్

**వారణాసి పర్యటనలో ప్రధాని మోదీ ప్రశంస**



దిల్లీ: కరోనా వైరస్‌ను ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం అద్భుతంగా కట్టడి చేయగలిగిందని ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించారు. తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో గురువారం పర్యటిస్తున్న ఆయన.. ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని అభినందించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ మైదానంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "యూపీ ప్రభుత్వం వైరస్‌పై సమర్థంగా పోరాడింది. దేశంలో అత్యధిక జనాభా కలిగిన ఈ రాష్ట్రం మహమ్మారిని కట్టడి చేసిన తీరు ప్రశంసనీయం. కరోనా వారియర్లకు, ఈ క్లిష్ట సమయంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే దేశంలో అత్యధిక టీకాలు పంపిణీ చేసిన రాష్ట్రంగా యూపీ నిలిచింది. అందరికీ టీకా అందించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం దిశగా ఈ రాష్ట్రం ముందుకెళ్తోంది" అని ప్రధాని అన్నారు. అంతేకాకుండా కాశీ నగరం త్వరలో మెడికల్ హబ్‌గా మారనుందని చెప్పారు. ఇక నుంచి వైద్యసేవల కోసం దిల్లీ, ముంబయి వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, అన్నీ ఇక్కడే అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కరోనా విజృంభణ వేళ కాంవడ్ యాత్రకు అనుమతివ్వడంపై నిన్న సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేసింది. శుక్రవారంలోగా సమాధానం ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసింది. ఆ మరుసటిరోజే ప్రధాని యోగి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం గమనార్హం. కరోనా రెండోదఫా విజృంభణ సమయంలో ఆ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఒక్కరోజే 30 వేల కేసులు వెలుగుచూశాయి. మొదటి దఫాలో అవి ఏడువేలు మాత్రమే.

# ప్రత్యేక హెూదా విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు



**ఎంపీ వి. విజయసాయిరెడ్డి**

విజయవాడ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారని వైఎస్సార్‌సీపీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ భేటీ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విభజన హామీలన్నింటినీ అమలు చేయాలని కోరతామని, ప్రత్యేక హెూదా కోసం వైఎస్సార్‌సీపీ మొదట్నుంచీ పోరాడుతుందని గుర్తు చేశారు. ప్రత్యేక హెూదా విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. పోలవరం సవరించిన అంచనాల గురించి పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ పెండింగ్ నిధుల అంశాన్ని లేవనెత్తుతామని చెప్పారు. తెలంగాణ చేపట్టిన అక్రమ ప్రాజెక్ట్‌లను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామని, కేఆర్ఎంబీ

తరువాయి 2లో..

# హర్యానా గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ : హర్యానా గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ ప్రమాణస్వీకారం చేశారు. గురువారం హర్యానా హైకోర్టు సీజే ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా, ఇటీవలే హిమాచల్ ప్రదేశ్ నుంచి హర్యానా గవర్నర్‌గా దత్తాత్రేయ బదిలీ అయిన సంగతి తెలిసిందే.

## జిందాల్ స్టీల్ కంపెనీకి భూములు కేటాయింపు

***నెల్లూరులో 860 ఎకరాల భూమి కేటాయించిన ఏపీ ప్రభుత్వం***

అమరావతి: జిందాల్ స్టీల్ ఆంధ్ర లిమిటెడ్ కంపెనీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూములు కేటాయిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం 860 ఎకరాల భూములు కేటాయించింది. నెల్లూరు జిల్లా చిలుకూరు మండలం మొమిడిలో ఈ భూములు కేటాయించింది. మొత్తం 7,500 కోట్ల రూపాయల పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం జరగనుంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు వల్ల ప్రత్యక్షంగా 2,500 మంది, పరోక్షంగా 15వేల మందికి ఉపాధి లభించనుంది.

ఈ క్రమంలో ఏపీఐఐసీకి(ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) భూముల కేటాయింపునకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఒకేసారి లక్షా30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌ది

**ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి**




అమరావతి: ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పూర్తి అవగాహన ఉందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పదవీ విరమణ పొందిన చంద్రశేఖర్‌రెడ్డి సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ సజ్జల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ అమలు కాంప్లికేటెడ్ ఇష్యూ కావడంతో ఆలస్యమైందని, వీలైనంత త్వరగా ఆ సమస్యను పరిష్కరించేందుకు సీఎం కృషి చేస్తున్నారని చెప్పారు. ఒకేసారి లక్షా30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దని గుర్తుచేశారు. ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తున్నామని, సీఎం జగన్ స్పష్టతతో విప్లవాత్మక కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తుచేశారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విషయంలో వైఎస్సార్‌కు ఉన్న విజన్ సీఎం జగన్‌కు ఉందని గుర్తుచేశారు. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్రం అప్పుల్లో ఉందని,గత ప్రభుత్వం 2లక్షల 60 వేల కోట్లు అప్పులు చేసి వెళ్లిందని మండిపడ్డారు. పాలన గాడిన పడేలోపే కరోనా సంక్షోభం వచ్చిందని, అయినా సంక్షేమ పాలన అందిస్తున్నామని తెలిపారు. సర్వీస్ మ్యాటర్స్ నుండి ఫైనాన్షియల్ ఇష్యూస్ వరకు అన్ని క్లియర్ చేస్తామని తెలిపారు.చరిత్రలో ఒకేసారి లక్షా ముప్పై వేల రెగ్యులర్ ఉద్యోగాలు ఇచ్చింది సీఎం జగన్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. చంద్రశేఖర్ రెడ్డిని ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నియమిస్తామని, త్వరలో దానికి సంబంధించిన జీవోను కూడా విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెల్లంపల్లి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ చైర్మన్ గౌతమ్ రెడ్డి,ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా 2,526 కరోనా కేసులు

అమరావతి: ఏపీలో గడిచిన 24 గంటల్లో 93,785 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. కొత్తగా 2,526 కరోనా కేసులు నమోదయ్యాయి. గత 24 గంటల్లో రాష్ట్రంలో కరోనా వైరస్ ప్రభావంతో 22 మంది మృతి చెందారు. తాజాగా 2,933 మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ఇక రాష్ర్టంలో ఇప్పటి వరకు 2,33,14,697 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కాగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 18,93,498 మంది కరోనా బాధితులు కోలుకున్నారు. అంతేకాకుండా కరోనా మహమ్మారి బారినపడి మొత్తం 13,081 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం రాష్ట్రంలో 25,526 పాజిటివ్ కేసులు ఉన్నాయి. ఇక రాష్ర్టంలో ఇప్పటి వరకు 19,32,105 మంది కరోనా బారిన పడ్డారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ గురువారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.






# నైపుణ్య యువతే రాష్ట్ర భవిత

***మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి***

అమరావతి: 'నైపుణ్య యువాంధ్రప్రదేశ్' దిశగా వడివడిగా రాష్ట్ర ప్రభుత్వ అడుగులు వేస్తోందని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తెలిపారు. వరల్డ్ స్కిల్ యూత్ డే సందర్భంగా ఆయన యువతీ,యువకులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ పత్రికా ప్రకటనల విడుదల చేశారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం' అని బోధించిన వివేకానందుడి మాటల్లోని పరమార్థాన్ని గ్రహించి రాష్ట్ర యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు తగు శిక్షణను అందించాలనేదే ధ్యేయమని తెలిపారు. యువతకు

తరువాయి 2లో..

## ఘనంగా కార్మిక నేత స్వర్గీయ డాక్టర్ కె.ఎస్.మోహన్‌కుమార్ 76వ జయంతి వేడుక



ములగాడ: కార్మికనేత, ఐఎన్‌టియూసి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ కె ఎస్ మోహన్ కుమార్ 76 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మహాలక్ష్మి థియేటర్ వద్దగల ఆంధ్ర మోటార్ ట్యాంక్ లారీ వర్కర్స్ యూనియన్ ఆవరణలో జిల్లా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి భోగ విల్లి నాగభూషణం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఐఎన్టీ యూసీ అధ్యక్షుడు మంత్రి రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ మోహన్ కుమార్ ఒక డాక్టర్ గా ఉండి హిందుస్థాన్ షిప్ యార్డ్ లో డిప్యూటీ మేనేజర్ మెడికల్ వర్క్ చేస్తూ, అఖిల భారత ఐఎన్‌టిసి అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఆశయాల మేరకు 1988 సంవత్స రంలో సిటీ ఇంటక్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. అనంతరం , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్య దర్శిగా, రాష్ట్ర ఇంటక్ ముఖ్య ఉపాధ్యక్షులుగా కార్మిక లోకానికి ఎన్నో సేవలు అందించారన్నారు. సుమారు 32 సంవత్సరాలు ఐ ఎన్ టియు సి లో అసంఘటిత కార్మికులకు ఎనలేని సేవలు చేశారన్నారు. వారి ఆశయాలు మేరకు అందరూ కలిసికట్టుగా ఐక్యత గా పనిచేసి ఐ ఎన్ టి సి అభివృద్ధి పాటు పడినప్పుడే మోహన్ కుమార్ కు ఘనమైన నివాళి అర్పించినవరమవుతామని అన్నారు. అనంతరం కార్మికులకు ఉచిత వైద్యం అందించారు.

ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు మోహన్ కుమార్ సతీమణి సుహాసిని, వారి కుటుంబ సభ్యులు కె ఈశ్వరరావు గంధం వెంకట్రావు, ఉరుకూటి బాబురావు, ఎస్ మారయ్య, పూడి రవి, ఎస్ విశ్వనాథన్ , హిందుస్థాన్ షిప్ యార్డ్ మూర్తి, గణేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 వరకే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు

- జిల్లా సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్



శ్రీకాకుళం : రబీ సీజనులో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ఈ నెల 20 వరకే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు తెరచిఉంటాయని సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. రబీలో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు గాను జిల్లాలో 57 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందని జె.సి తెలిపారు. 2020- 21 రబీలో పండించిన ధాన్యాన్ని రైతులు విక్రయించేందుకు వీలుగా మే నెల 18న కొనుగోళ్ల కేంద్రాలను ప్రారంభించామని, నాటి నుండి రైతుల నుండి కొనుగోళ్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఈ కొనుగోలు కేంద్రాలు ఈ నెల 20 వరకు తెరచి ఉంటాయని, కావున రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తమ సమీప కొనుగోలు కేంద్రం లేదా రైతు భరోసా కేంద్రానికి తీసుకువెళ్లి విక్రయించుకోవలసినదిగా ఆయన కోరారు. జూలై 20లోగా రైతులు ఎవరూ ధాన్యం విక్రయించేందుకు ముందుకు రాకపోతే రైతుల వద్ద ధాన్యం నిల్వలు లేనట్లుగా భావించి కొనుగోలు కేంద్రాలను మూసివేయడం జరుగుతుందని వివరించారు.కావున జిల్లాలోని రైతులు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వద్ద ఉన్న ధాన్యాన్ని ఈ నెల 20లోగా విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలని జె.సి ఆకాంక్షించారు.

మొదటి పేజీ తరువాయి

## నైపుణ్య యువతే రాష్ట్ర భవిత

ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఉచితంగా అందజేయడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా విజృంభించినా నెంబర్ వన్ స్కిలింగ్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. 2లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి "ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్"ల్లోకెక్కిందన్నారు. ఇటీవల సీఎం జగన్ చేతులమీదుగా వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందులలో రూ.30కోట్లతో 'స్కిల్ డెవలప్మెంట్ అకాడమీ' ఏర్పాటుకు శంకుస్థాపనతో కీలక ముందడుగు వేశామని తెలిపారు.రాష్ట్ర ప్రగతిని ప్రభావితం చేసే అంశాల్లో మానవ వనరులదే కీలకమైన పాత్ర అని, నేటి ఆధునిక సాంకేతిక యుగంలో నైపుణ్యాలు కలిగిన యువతకు మాత్రమే ఉపాధి అవకాశాలు లభిస్తుందని ముందే గుర్తించడం సీఎం జగన్ దార్శనికతకు నిదర్శనమన్నారు. రేపటి భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యతలను తమ భుజస్కంధాలపై మోసే యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రతీ ఏడాదీ జూలై 15న 'ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం' నిర్వహించుకోవడం సముచితమని తెలిపారు. నైపుణ్యం ఉంటేనే యువతకు ఉద్యోగాలు వస్తాయిని, ఆ నైపుణ్యాన్ని ఉచితంగా యువతకు అందించేందుకు ఏపీ ప్రభుత్వం బాటలు వేస్తోందని తెలిపారు. ఏ రంగంలో నైపుణ్యం కలిగిన మానవులు కావాలో చెప్పండి తామే శిక్షణ ఇచ్చి నైపుణ్యంతో కూడిన మానవ వనరులు సమకూరుస్తామనేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి కల్పన లక్ష్యంగా లోక్ సభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే 25 నైపుణ్య కళాశాలలు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ట్రిపుల్‌ఐటీలలో ఒక్కొక్కటి చొప్పున 4 స్కిల్ కాలేజీలు, రాష్ట్ర ప్రభుత్వం 30 నైపుణ్య కళాశాలలు, ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం రూ1,385 కోట్లను వెచ్చించేందుకు సన్నద్ధంగా ఉందని పేర్కొన్నారు.7 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ తీసుకొని 156 ప్రముఖ ఎమ్ఎన్‌సీ కంపెనీలలో ఉపాధి పొందిన యువత 4,500 మంది అని తెలిపారు. 2021-22లో 5వేల మందికి ఒక్క ఓమ్ క్యాప్ ద్వారా ఉపాధి అవకాశాలు అందించాలనేది లక్ష్యంమని, స్కిల్ కాలేజీలలో యువతీ, యువకులు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించే వీలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ 24 జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకుందని తెలిపారు.ఆ జాబితాలో ఐబీఎమ్,టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్, బయోకాన్, ఒరాకిల్ తదితర ప్రముఖ సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి స్కిల్ కాలేజ్‌లో పరిశ్రమలో పనిచేసేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చేలా 'సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్'లకు శ్రీకారం చేట్టినట్లు తెలిపారు. పరిశ్రమలలో స్థానిక యువతకే 75 శాతం ఉద్యోగాలు అందించేందుకూ ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు మంత్రి గుర్తు చేశారు.

రాష్ట్రంలో నైపుణ్యాల అభివృద్ధికి జరుగుతున్న వివిధ కార్యక్రమాల సమన్వయం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల డిమాండ్- సప్లైల మధ్య అంతరాన్ని నిర్మూలించడం, సాంకేతిక, వృత్తిపరమైన శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, కొత్త నైపుణ్యాలను ప్రవేశపెట్టడం, వినూత్నమైన ఆలోచనా ధోరణిని ప్రోత్సహించడం లాంటి విధులను వర్తమానానికే గాక భవిష్యత్తులో కూడా పనికొచ్చే విధంగా కృషి చేస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు శుభాభినందనలు తలియజేశారు.

## ప్రత్యేక హెూదా విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

పరిధిని కేంద్రం నోటిపై చేయాలని కోరతామని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని, తెలంగాణ నుంచి రూ.6,112 కోట్లు విద్యుత్ బకాయిలు రావాలన్నారు. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 12సార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. దిశ చట్టాన్ని ఆమోదించాలని కోరతాంమని, జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కోసం పీఎంఏవై కింద నిధులు ఇవ్వాలని కోరతామని తెలిపారు. ట్రైబల్ యూనివర్శిటీని నాన్‌ట్రైబల్ ఏరియాలో కేటాయించారని, దాన్ని సాలూరులో పెట్టాలని కోరతామని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 19 న ప్రారంభమై ఆగస్టు 13 తో ముగియనున్నాయి.

## స్నేహితుల మధ్య సఖ్యత ఏమైంది



అమరావతి: తెలుగు రాష్ట్రాలను భిన్న ధృవాలు పాలించినప్పుడు తలెత్తని నీటి వివాదం, కుదిరిన సఖ్యత.. ఇప్పుడు స్నేహితుల మధ్య ఎందుకు బెడిసికొట్టిందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు పొలిట్ బ్యూరో సమావేశంలో అభిప్రాయపడ్డారు. తాను సీఎంగా ఉన్నప్పుడు కృష్ణా జలాల్లో 512 టీఎంసీలు ఏపీ, 299 టీఎంసీలు తెలంగాణ తీసుకునేలా ఎలాంటి వివాదం లేకుండా ఒప్పందం అమలైందనే విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. జలవివాదాన్ని కలిసి పరిష్కరించుకోలేని పరిస్థితులే ఉంటే అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఎందుకు కోరడం లేదని నిలదీశారు. పోలవరం నిర్వాసితుల పట్ల వైకాపా నిర్లక్ష్యం కారణంగా గిరిజనులు మళ్లీ అడవుల పాలయ్యే దుస్థితి నెలకొందని మండిపడ్డారు. బహుళ ప్రయోజనాల కోసం శరవేగంగా ముగింపు దశకు తీసుకొచ్చిన పోలవరం ప్రాజెక్టును బ్యారేజిగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు అకాడమీ ఉనికి లేకుండా చేసే ప్రయత్నాన్ని ఖండిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు, రహదారుల దుస్థితిపై త్వరలో తెలుగుదేశం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాలని పొలిట్ బ్యూరోలో నిర్ణయించారు. గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అప్పులు, ఇతర ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేయాలని పొలిట్ బ్యూరో డిమాండ్ చేసింది.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు తులసి నగర్, బాబానగర్, అశోక్ నగర్, ఆర్‌ఎచ్ కాలొనీ, సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ రోడ్ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించవలసినిదిగ అదనపు ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గుర్తింపులేని జూనియర్ కళాశాలల్లో చేరవద్దు




**విశాఖపట్నం** : ఇంటర్మీడియట్ బోర్డు గుర్తింపు లేని కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చేరవద్దని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి బి.సుజాత తెలిపారు. నగరంలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులను చేర్చు కోవడానికి ప్రకటనలతో ఆకట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఆకాశ్ జూనియర్ కళాశాల (ద్వారకానగర్), డాల్టన్ కళాశాల, రెజోనెన్స్ అకాడమీలకు ఇంటర్మీడి యట్ బోర్డు నుంచి ఎలాంటి గుర్తింపు లేదన్నారు. ఆయా కళాశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దని సూచించారు. గుర్తింపులేని కళాశాలలను అకాడమీల పేరిట నిర్వహిస్తున్నారన్నారు. దీనికి సంబంధించిన వివరాల కోసం పిఠాపురంకాలనీలో ఆంధ్రాబ్యాంకు ఎదురుగా ఉన్న ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి కళాశాలల గురించి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## థర్డ్ వేవ్‌పై డబ్ల్యూహెచ్‌వో చీఫ్ హెచ్చరిక!



పెరగడం వల్ల కొన్ని నెలలుగా కొవిడ్ కేసులు, మరణాలు తగ్గిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇలాంటి సానుకూల పరిస్థితుల నేపథ్యంలో తాజా తిరోగమన పరిస్థితులపై టెడ్రోస్ ఆందోళన వ్యక్తంచేసినట్టు యూన్ న్యూస్ పేర్కొంది. వైరస్ నిరంతరం రూపాంతరం చెందుతుండటంతో అత్యంత వేగంగా వ్యాపించే వేరియంట్లు పుట్టుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే డెల్టా వేరియంట్ 111 దేశాలకు పైగా వ్యాపించిందని తెలిపారు.

ప్రపంచంలో అనేక దేశాలకు ఇప్పటివరకు ఏ వ్యాక్సినూ అందలేదని, ఇంకా చాలా దేశాలకు తగినన్ని వ్యాక్సిన్లు రాలేదన్నారు. అన్ని దేశాల్లోనూ సెప్టెంబర్ నాటికి కనీసం 10శాతం మంది జనాభాకు వ్యాక్సిన్ వేయించేలా చర్యలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది చివరి నాటికి మొత్తం జనాభాలో 40శాతం మందికి, 2022 మధ్యకాలం నాటికి 70శాతం మందికి వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని కోరారు. వ్యాక్సిన్ ఒక్కటే ఈ మహమ్మారిని కట్టడి చేయలేదని, స్థిరమైన, సానుకూల విధానాలతో ముందుకు సాగాలని ప్రపంచ దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. పూర్తి స్థాయిలో ప్రజారోగ్య వ్యవస్థను అందుబాటులో ఉంచడంతో పాటు సామూహిక సమావేశాలపై కట్టడిపై సమగ్ర విధానాన్ని అమలుచేయాల్సిన అవసరంఉందన్నారు. కఠిన నిబంధనలు అమలుచేయడం ద్వారా వైరస్‌ను కట్టడి చేయొచ్చని అనేక దేశాలు రుజువు చేస్తున్నాయని పేర్కొన్నారు.

## రూ.7 లక్షల మోనిటర్లను అందజేసిన ఐ.సి.ఐ.సి.ఐ

- జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్

శ్రీకాకుళం : జిల్లాలో థర్డ్ వేవ్ వస్తే సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వంతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు, ఇతర రంగాలు ముందుకువస్తున్నాయని ఇది శుభపరిణామమని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. కలెక్టర్ ఛాంబరులో 7 లక్షల రూపాయలు విలువైన ఆక్సీజెన్ కాన్సంట్రేటర్లు, పేషేంట్ మోనిటర్లను జిల్లా కలెక్టర్ కు ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ సిబ్బంది గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫస్ట్, సెకెండ్ వేవ్ లో వచ్చిన కరోనాను సమర్ధంగా ఎదుర్కొ న్నామని, గతంలో వచ్చిన చిన్నపాటి లోపాలను దృష్టిలో ఉంచుకుని థర్డ్ వేవ్ ను సమర్ధవంతంగా ఎదుర్కొ నేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు సమకూరుస్తున్న సామాగ్రితో పాటు స్వచ్ఛంద సంస్థలు,పలు కంపెనీలు ముందుకువచ్చి తమ సహాయ సహకారాలను అందించడం ఆనందంగా ఉందన్నారు.

ఇదేబాటలో ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు సిబ్బంది రూ.7లక్షల విలువైన ఆక్సీజెన్ కాన్సం ట్రేటర్లు, పేషేంట్ మోనిటర్లను అందజేయడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. వీటిని అవసరమైన ప్రభుత్వ ఆసు పత్రులకు అందజేస్తామని తెలిపారు.

## పరిశ్రమలన్నీ బాయ్‌బాయ్ ఏపీ అంటున్నాయ్

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

అమరావతి: ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తానని చెప్పిన సీఎం జగన్.. ఇప్పుడు అదే ఫ్యాన్‌కు నిరుద్యోగులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకునే దుస్థితి తీసుకొచ్చారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. ఎన్టీఆర్ భవన్‌లో నిరుద్యోగ యువతతో సమావేశమైన లోకేశ్ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. జాబ్ క్యాలెండర్ పేరిట సీఎం జగన్ జాదూ క్యాలెండర్ విడుదల చేశారని ఎద్దేవా చేశారు. 2.30 లక్షల ఉద్యోగాలకు బదులు కేవలం 10వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి పండగ చేస్కోమంటున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్లలో 6 లక్షల ఉద్యోగాలు కల్పించామంటూ రాష్ట్ర ప్రభుత్వం యువతను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు.

"కర్నూలు జిల్లా గోపాలనగరం గ్రామానికి చెందిన నాగేంద్ర ప్రసాద్ బీఈడీ పూర్తిచేసి టీచర్ ఉద్యోగం సాధించాలనుకున్నారు. ఉద్యోగం రాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కానేకాదు. నిరుద్యోగులు నిరుత్సాహ పడవద్దు. అందరం కలిసి పోరాడుదాం. పాదయాత్రలో సీఎం జగన్ వాగ్దానం చేసినట్లుగా 2.30 లక్షల ఉద్యోగాలతో కొత్త ఉద్యోగ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలి.

ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది 6,500 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలి. ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగ యువత కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.

## తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్ 102 వాహనాలు వెంటనే నడపాలి

- అమర్ ఏఐవైఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి

పాడేరు : అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి అమర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తల్లి బిడ్డా ఎక్స్ప్రెస్ విశాఖ మన్యం ఐ టి డి ఏ పరిధి లో 7 వాహనాలు మాత్రమే వినియోగం లో ఉన్నాయని ఈ వహనాలుని జి వి కె అనే సంస్థ కు కాంట్రాక్ట్ ఇవ్వటం జరిగిందని అన్నారు.విశాఖ మన్యం మొత్తం 11 మండలాల్లో 7 వాహనాలు మాత్రమే బాలింతలను తమ ఇళ్లకు క్షేమంగా తీసుకువెళ్లి దించటం జరుగుతుంది. దానిలో పాడేరు జిల్లా ఆసుపత్రి, హుకుంపేట ముంచింగిపుట్ లలో ఉన్న వాహనాలు బ్రేక్ డౌన్ అయ్యి 20 రోజులు పైబడినప్పటకి వాటిని రిపేర్లు చేయకుండా వాటిని వినియోగించకపోవటం వలన బాలింతలు వారి కుటుంబసభ్యులు వేలాది రూపాయలు ప్రయివేటు వాహనాలు కు ఖర్చు చేయవాల్సి వస్తుందని అన్నారు.దాదాపు నెలలో ఒక్కొక్క వాహనం 100 కి పైగా బాలింత లను ఇళ్లకు చేర్చు తున్నాయని అలాంటిది 102 వాహనలు మూలన చేరటం వలన బాలింతలు తీవ్రమైన నష్టానికి గురువతున్నారని వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకొచ్చి అదనంగా తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ 102 వాహనాలు సంఖ్యను పెంచాలని అన్నారు. వాహనానికి ఒక్క కేస్ కి ప్రభుత్వం 650 రూపాయిలు చెల్లిస్తుందని అవికూడా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ నుండి బిల్లులు చెల్లించ లేదని జి.వి.కె వారు తెలుపుతున్నారని అన్నారు. అలానే వాహనం నడిపే డ్రైవర్స్ కి నెలకి 7192/-మాత్రమే జీతంగా చెల్లుస్తూన్నప్పటకి 3నెలలు నుండి జీతాలు కూడా చెల్లించకపోవటం వలన డ్రైవర్లు అనేక ఇబ్బందులు కు గురవుతున్నారని అన్నారు.కనుక తక్షణమే వాహనా లును వినియోగంలోకి తెచ్చి బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని తెలిపారు.లేని పక్షం లో తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ 102 వహనాల సిబ్బం దులతో ఉద్యమాల బాట పట్టవల్సి వస్తుందని అన్నారు.



## కోవిడ్ బాధితులకు ఆర్థిక సాయాన్ని ప్రకటించిన మహీంద్రా గ్రూప్స్

అమరావతి: రాష్ట్రంలో కోవిడ్ బాధితులకు మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ రూ.4 కోట్ల సాయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలో రెండు ఆక్సిజన్ ప్లాంట్లను నిర్మించాలని మహీంద్రా కంపెనీ నిర్ణయం తీసుకుంది. విశాఖలో 500 ఎల్పీఎం ఆక్సిజన్ ప్లాంట్, కర్నూలులో 1000 ఎల్పీఎం ఆక్సిజన్ ప్లాంట్ల నిర్మాణాలను చేపట్టనుంది. ప.గో.జిల్లాకు 10 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను అందించనుంది. చిత్తూరు, తూ.గో.జిల్లాలకు రెండు అంబులెన్స్‌లను మహీంద్రా కంపెనీ అందించింది.

# ప్రాథమిక విద్యను విడదీయవద్దు

## యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి




అచ్యుతాపురం : నూతన విద్యా విధానంలో బాగంగా ప్రాథమిక విద్యను విడదీసే, జిఒ నెం.172 ను తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెం .172 ను రద్దు చేసి, ప్రాథమిక పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని గురువారం యుటిఎఫ్ అచ్యుతాపురం మండలశాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం, మండల కార్యలయం వద్ద నిరసన చేపట్టి ఎంపీడీఓ డికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అదే సమయంలో జిఒ నెం.172 వలన పిల్లలు ప్రాథమిక విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలకు తరలిస్తే ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు సంఖ్య తగ్గిపోతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను, విద్యార్థులు అధికంగా ఉన్న ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తుల సూర్యప్రకాశ్ , మహిళా కమిటి కన్వీనర్ కె సుభాషిణిదేవి, మండలశాఖ అధ్యక్షులు నిడదవోలు శ్రీనివాసురాజు, మాత సూర్యలక్ష్మి, కె కరుణ కుమార్, స్వర్ణలత, శాంతి, సత్యనారాయణ, అప్పారావు, ఝాన్సీ, ఎన్ కుమారి, తేజోవతి, అనురాధ, మధురవాణి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చదువులు దూరం చేయొద్దు



సబ్బవరం : నూతన విద్యా విధానం పేరుతో పటిష్టంగా ఉన్న ప్రాథమిక విద్యను విడగొట్టి ,పేద విద్యార్థులకు చదువు దూరం చేయొద్దని యుటిఎఫ్ సబ్బవరం మండల శాఖ కోరుతోంది .ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్%శ్రీ% రాష్ట్ర శాఖ పిలుపుమేరకు భాగంగా గురువారం సబ్బవరం ఎంఆర్సి కార్యాలయం నందు నిరసన ప్రదర్శన నిర్వహించారూ . నూతన విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాల లోని 3 4 5 తరగతుల విడగొట్టి మూడు కిలోమీటర్ల దూరం లో ఉన్న ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా చిన్న పిల్లలకు పాఠశాల చదువు దూరమై డ్రాపవుట్లు గా మారుతారు .దీని ద్వారా పేద ప్రజల పిల్లలకు చదువు దూరమైపోతుంది .నూతన విద్యా విధానంలో భాగమైన 3 4 5 తరగతుల తరలింపును తక్షణమే నిర్మించుకో వలసిందిగా యుటిఎఫ్ విజ్ఞప్తి చేస్తున్నది .ఈ నిరసన కార్యక్రమంలో సబ్బవరం మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ భాస్కరరావు ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌరవ అధ్యక్షులు కె.వి.రమణ గవర్నమెంట్ హై స్కూల్ హెచ్ఎం ఎస్ అప్పల రాజు ,జిల్లా కౌన్సిలర్ బిఎస్ గోవింద్ గారు ,%ూ%.తమ్మ రావు ,ఎస్కే అజారుద్దీన్ ,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# నరసింహా అవతార రూపంలో జగన్నాధస్వామి



భీమునిపట్నం : స్థానిక ఇంద్ర జమనం మందిరంలో సుభద్ర బలభద్ర సహిత జగన్నాధుడు భక్తులకు నరసింహా అవతార రూపంలో దర్శన మిచ్చారు.

జగన్నాధ స్వామి కళ్యాణ రదోత్సవ మహెూత్సవాలలో బాగంగా నాలుగవ రోజు ప్రధానార్చకులు రొంపి చర్ల సింగా రాచార్యులు ఆధ్వర్యం లో అర్చకులు వర ప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయంలో గల దేవతా మూర్తులకు రోజు వారి అర్చనలు అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారిని నరసింహా అవతార రూపంలో అలకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులకి దర్శనం కల్పించారు.

# నాక్ గ్రేడింగ్‌లో మెరుగైన స్థానం సాధించాలి

## సమిష్టి కృషితోనే సాధ్యపడుతుంది




విభాగాధిపతులతో మాట్లాడుతున్న వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : నాక్ గ్రేడింగ్‌లో మెరుగైన స్థానం సాధించే దిశగా సమిష్టిగా కృషిచేయాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నాక్ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఆచార్యులు పేటెంట్‌లు సాధించడం, కన్సలెక్టన్సీలు నిర్వహణ జరపాలన్నారు. ప్రత్యేకమైన కోర్సులను అందించే దిశగా యోచన చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయాలలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 50 శాతంగా ఉండాలని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆశిస్తున్నారన్నారు. ప్రస్తుతం విశాఖ జిల్లాలో ఇది 36.6 శాతంగా ఉందని దీనికి 50 శాతానికి పెంచడం మన ముందున్న లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రికి ఉన్నత విద్యపై అత్యంత ఆసక్తి ఉందన్నారు. రానున్న కాలంలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, నాక్ ర్యాంకింగ్‌లో గతంలోకంటే మెరుగైన స్థానం పదిలపరచుకోవడం ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలో ఇతర విశ్వవిద్యాలయాలకు ఏయూ మార్గదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.రానున్న కాలంలో అత్యధికంగా మార్పులు విద్య రంగంలో చోటుచేసుకోనున్నా యన్నారు. వీటికి అనుగుణంగా మన బోధన విధానాలు మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ విభాగంనుంచి ఒక కన్సల్టెన్సీ నిర్వహించాలన్నారు. ఏయూలో నెలకొల్పిన ఇంక్యుబేషన్ సెంటర్, ఫార్మ, ఫుడ్, జెనిటిక్ టెస్టింగ్ ల్యాబ్‌లు, నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, చెయిర్ ప్రొఫెసర్‌లు, పేటెంట్‌లు వర్సిటీకి కలసివచ్చే అంశాలుగా నిలుస్తాయన్నారు. విశ్వవిద్యాలయం సీనియర్ ఆచార్యుల పదవీ విరమణలు పెరగడం కొంత ఇబ్బందికరమైన అంశమని, అదే సమయంలో వర్సిటీలో వచ్చే సంవత్సరం నాలుగు వందలకు పైగా బోధన ఖాళీల భర్తీకి ప్రభుత్వం అనుమతివ్వడం శుభ పరిణామమన్నారు.

ర్యాంకుల సాధనలో రీసెర్చ్, పబ్లికేషన్స్ ఎంతో ప్రముఖమని, వీటి నాణ్యత పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. నాక్‌లో మెరుగైన స్థానం సాధించడానికి అనుసరించాల్సిన విధానం తెలియజేశారు. విశ్వవిద్యాలయం, కళాశాల స్థాయిలో కమిటీలు వేయడం జరుగుతోందని, వీరి పర్యవేక్షణలో నిర్ధారిత సమాచారాన్ని, సమగ్రంగా అందించాల్సి ఉంటుందన్నారు. నిరంతర పర్యవేక్షణ, సమీక్ష, సన్నద్ధతతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐక్యూఏసి సమన్వయకర్త డి.లలిత భాస్కరి,కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ తదితరులు ప్రసంగించారు.

# షాపులు సమయం పెంచమని మంత్రి అవంతి అధికారులకు ఆదేశాలు



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ మూడవ వార్డ్ లో గంట స్తంభం వద్ద ఉన్న జీ వి ఎం సి 26 షాపు లు గల షాపింగ్ కాంప్లెక్స్ లో వర్తకలను ఉన్న పళంగా ఖాళీ చేయమని భీమిలి జోనల్ కమిషనర్ ఆదేశించారు. దాంతో ఆ వర్తకులందరూ మంత్రి అవంతి శ్రీనివాస రావునీ కలిసి సమస్య గురించి వివరించారు. మంత్రి అవంతి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమయం పెంచమని వర్తకులకు సహకరించాలని అధికారులకు సూచించారు. దాంతో వర్తకులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతే కాకుండా సహకరించిన భీమునిపట్నం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ముత్తెంశెట్టి మహేష్, 3వ వార్డు నాయకులు మైలపిల్లి షణ్ముఖరావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ యోగ ఆన్‌లైన్ పోటీలలో సత్తాచాటిన

# చోడవరం పతంజలి యోగ కేంద్రం విద్యార్థులు

## - మూడు కేటగిరీల్లో ముగ్గురు విద్యార్థులకు బహుమతులు

చోడవరం : ఈనెల1,2,3 తేదీల్లో కర్ణాటక లో నిర్వహించిన ప్రపంచ యోగ ఆన్లైన్ పోటీల్లో చోడవరం పతంజలి యోగ కేంద్రం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు.

. మొత్తం మూడు విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో సుమారు 30 దేశాల నుండి యోగా పోటీల్లో పాల్గొనగా స్థానిక పతంజలి యోగ కేంద్రానికి చెందిన విద్యార్థులు ఒకటి నుండి 10 లోపు ర్యాంకులు సాధించి బహుమతులు గెలుచుకున్న ట్లు యోగా గురు పుల్లేటి సతీష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన కోట్టపు హరికిరణ్, గొంతెన లయ వర్ధన్, పందిరి వెన్నెల శ్రీ లను ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ బంగారు కృష్ణ, ఎమ్మెల్యే సోదరుడు పప్పల రమణమూర్తి, ఓరుగంటి రాంబాబు, పసుమర్తి అశోక్, పసుమర్తి గుప్తా, పూసర్ల సతీష్, తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రపంచ యోగ ఆన్లైన్ పోటీల్లో విజేత లతో చోడవరం పతంజలి యోగ కేంద్రం గురువు పుల్లేటి సతీష్.

# అప్పన్న ను దర్శించుకున్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్సీలు





సింహాచలం : శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారిని గురువారం నాడు బీజేపీ జార్ఖండ్ ఎంపీ సమీర్ ఓరన్ విశాఖ ఎమ్మెల్సీ మాధవ్ ఇతర నేతలు దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి దేవ స్థానం డీఈఓ సుజాత అధికారులు స్వాగతం పలికి స్వామి వారి దర్శన భాగ్యం కల్పించగా వైదికులు వేద ఆశీర్వచనం. అందిం చగా అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఎంపీ సమీర్ ఓరన్ కు దేవస్థానం స్థలపురాణం, అభివృద్ధి కార్యక్రమా లను వివరిం చారు. అనంతరం శిఖర దర్శనం చేసుకున్నారు.

# మిజోరాం గవర్నర్ గా నియమితులైన డాక్టర్ కంభంపాటి హరిబాబుకు అభినందనలు

విశాఖపట్నం : మిజోరాం గవర్నర్ గా నియమితులైన డాక్టర్ కంభంపాటి హరిబాబును జీవీఎంసీ కార్పొరేటర్లు కందుల నాగరాజు, విల్లూరి భాస్కరరావు లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ముందుగా ఆయనకు పుష్ప గుచ్ఛ మిచ్చి శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహు కరించారు. ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ రాజకీయ సచ్చీలత, సౌమ్యునిగా పేరుతెచ్చుకున్న హరిబాబు గవర్నర్ పదవికి మరింత వన్నె తెస్తారన్నారు.విల్లూరి భాస్కర రావు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధిలో శాసన సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా హరిబాబు పాత్ర మరువలేనిదన్నారు. హరిబాబు మిజోరాం అభివృద్దిలోకీలకపాత్ర పోషించాలని ఆకాక్షించారు.

# 2008 లో డీఎస్సీ లో సెలెక్ట్ అయన గిరిజన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వాలి : తెలుగుదేశం పార్టీ డిమాండ్



పాడేరు : 2008 డీఎస్సీ లో సెలెక్ట్ అయిన గిరిజన అభ్యర్థులు చేస్తున్న దీక్ష కు సంపూర్ణ మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచులు పాంగి పాండురంగ స్వామి, బకూరు వెంకటరమణ రాజు మాట్లాడుతూ పోస్టింగ్స్ ఇవ్వకుండా ఐటీడీఏ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నారని మైదాన వాసులకు పోస్టింగులు ఇచ్చి ఐటీడీఏ పరిధిలో ఖాళీ పోస్టులు 2008 లో సెలెక్ట్ అయిన గిరిజన అభ్యర్థులచే భర్తీ చేయకుండా ఐటీడీఏ అధికారులు డీఈఓ రామలింగేశ్వరరావు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునారని డీఎస్సీలో సెలెక్ట్ అయిన గిరిజన అభ్యర్థులకు వెంటనే పోస్టులు ఇవ్వాలని లేదంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఇదే విషయమై పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళతమని అన్నారు టీడీపీ నాయకులు....

సర్పంచ్లు పాంగి పాండు రంగు స్వామి, బాకురు వెంకటరమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తులకు అన్నం పెడుతోన్న.. 'కంచర్ల' కుటుంబీకులు..

***- ప్రతీరోజు 200 మందికి..భోజనాలు***

***- 73 రోజుల్లో 21 వేల 400 మందికి భోజనాలు పంపిణీ..***

***- వర్షాలు వచ్చినా.. నిత్య అన్నదానం కొనసాగిస్తాం***

విశాఖపట్నం : ప్రముఖ సంఘ సేవకులు కంచర్ల సుగుణారాణి, కంచర్ల రాంప్రసాద్, కంచర్ల అన్నపూర్ణలు.. అన్నార్తుల పట్ల ఎంతో దయ చూపిస్తున్నారు. రోడ్లపై జీవనం సాగించే..అనాధలు, జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్న.. వలస కూలీలు, నిరుపేదలు ఆకలితో అలమటించకూడదనే సదాశయంతో.. విశాఖ, వన్టౌన్లో ఉన్న వివేకానంద సంస్థ ద్వారా ప్రతీ రోజు 200 మంది అన్నార్తులకు భోజనాలు అందజేస్తున్నారు.. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ.. కరోనా కారణంగా అనాధలు, వలస కూలీలు,నిరుపేదల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టెడన్నం కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. అటువంటి అభాగ్యుల కడుపు నింపుతోన్న కంచర్ల కుటుంబీకులు.. మానవత్వం మూర్తీభవించిన మహెూన్నతమైన వ్యక్తులని కొనియాడారు. కంచర్ల కుటుంబీకులు, పలువురు మనసున్న దాతల సహకారంతో.. 72 రోజుల్లో.. 21,400 మందికి భోజనాలు అందజేయడం జరిగిందని వెల్లడించారు ర్షాలు వచ్చినా.. నిత్యాన్నదానం మాత్రం కొనసాగిస్తామని వెల్లడించారు, ఈ సేవా కార్యక్రమంలో.. సంస్థ ముఖ్య సభ్యుల ఇల్ల రాజు,మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# విజయభాను సంపాదకీయం

## టెక్నాలజీ ప్రధాన సాధనం ఆసక్తి

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది. యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్థాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేక పోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించు కోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొం దరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.



విశాఖపట్నం కళింగ సంఘ ప్రెసిడెంట్, వైస్సార్సీపీ నాయకుడు, కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి ని ద్వారకనగర్ లోని కళా హాస్పిటల్ లో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆంధ్రప్రదేశ్ బ్లూ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ పి.సూర్యం, రంజిత్ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, కవిటి ఉదయ్ కుమార్, నంబలా రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

## 87వ వార్డులో మౌలిక వసతులు కల్పనకు
### ఎమ్మెల్యే కృషి చేయాలని వినతి



గాజువాక : 87వ వార్డులో మౌలిక వసతులు కల్పనకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం 87 వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆధ్వరయంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ని 87 వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు కలిసి వార్డులోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం పరిధిలో 87వ వార్డు వడ్లపూడి నుండి కణితి గాంధీ బొమ్మ వరకు ఉన్న మెయిన్ రోడ్ మర్మాత్తులు కు గురియ్యాయి వాటికీ తారు రోడ్డు వేయా లని, వార్డ్ లో ఉన్న తారు రోడ్డు అన్ని మర్మాత్తులు చేయా లనీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఔట్లెట్ ప్లాంట్ నిర్మించి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ని అందుబాటులో కి తీసుకు రావాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇచ్చినట్లు తెలి పారు. వీటి పనులు త్వరగా అవ్వాలని , ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి స్పందించారని సంబదించిన అధి కారులు తో మాట్లాడి నిధులు మంజూరు అయ్యాటట్లు చూసి పనులు త్వరగా అయ్యేటట్టులు చూస్తాను అని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో....

ముద్దపు దామోదర్ దుగ్గపు దానప్పలు, ఆడారి శ్రీను,బోండా గోవింద్ రాజులు గుంట్ల శ్రీను, దాసరి. అప్పడు జజుల శ్రీను, ఎస్ ఈశ్వర్రావు,పూడి ఆనంద్, గిరాడా అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

... కవిత రచన
సి. ప్రతాప్

# పంచాంగం

మాసం : ఆషాడం; తిథి : సప్తమి రా.2.17; హస్త రా.1.18; వ.ఉ.10.22ల 11.53.

శుక్రవారం 16-07-2021

**మేషం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన కానుకలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిధునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్నిహితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** :కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడ టంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితా లనిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు.



# రసరమ్యం...రాఘవేంద్ర చరితం

### సంకీర్తన

శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి కుహనా నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. ఈ చిన్న శ్లోకం శ్రీ రాఘవేంద్రుల వ్యక్తిత్వాన్ని దైవత్వాన్ని శక్తిమత్వాన్ని సూచిస్తుంది.

**ఆరాధ్యదైవం**

మధ్వ సాంప్రదాయంలో ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థాయికి చెందిన యతివరేణ్యుడు శ్రీ రాఘవేంద్రస్వామి. నిత్య సత్య చైతన్యమూర్తి. భౌతికంగా కనిపించకపోయనా తన దివ్య మహిమలతో, లీలలతో ఆశ్రిత భక్తకోటికి దయామయుడుగా ఆపద్బాంధవుడుగా, రక్షకుడుగా ఆరాధ్య దైవమైనాడు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం వహించిన తర్వాత అంతవరకు సమతీంద్ర మఠంగా ఉన్నది రాయ మఠంగా మార్పుచెందింది. గత జన్మలలో దేవతాగణంలో శంకువరుణుడనీ, తదుపరి భక్తప్రహ్లాదుడనీ, ఇటీవలి కాలంలో వ్యాసరాయలనీ శ్రీ రాఘవేంద్రుని గురించి మధ్వ సంప్రదాయం విశ్వాస పూర్వకంగా భావిస్తుంది. దానిని కర్నాటక హరిదాస సంప్రదాయం కూడా సమర్ధిస్తుంది.మధ్వ గురుపరంలో శ్రీరాఘ వేంద్రులది విశిష్టస్థానం. జీవసమాధి చెంది మూడువందల ఏళ్లు దాటినప్పటికీ ఆయన శక్తి ప్రభావం నిత్య నూతనంగా వర్ధిల్లుతున్నదనడానికి నిరంతరాయంగా భక్తి ప్రపత్తులతో బృందావన దర్శనానికి వస్తున్న అపార జన సందోహమే సాక్ష్యం.పేదరికంతో మగ్గిన స్వామి శ్రీ రాఘవేంద్రస్వామి 1571లో కాంచీపురం సమీపం లోని భువనగిరిలో నిరుపేద కుటుంబంలో పవిత్రవర్తనులైన తిమ్మన్నభట్టు, గోపికాంబ దంపతులకు జన్మించాడు. తల్లిదండ్రులుపెట్టిన పేరు వెంకట నాథుడు. వీరి తాతగారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకటనాథుడి బాల్యంలోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావగారి పెంపకంలోనే వెంకటనాథుడు సర్వశాస్త్ర పారంగతుడయ్యాడు. యుక్తవయసు రాగానే సరస్వతి అనే కన్యతో వివాహమైంది. ఓ పిల్లవాడు కూడా పుట్టాడు. కాని వెంకటనాధునికి దరిద్రం దావాలనంలా చుట్టుముట్టింది. ఆదుకునేవారెవరు లేరు. నిస్సహాయ స్థితిలో వెంకటనాధుడు భార్యాబిడ్డలతో కలిసి కుంభకోణం చేరుకున్నాడు. అనూహ్యంగా అక్కడ తాత్కాలికంగా బసచేసిన సుధీంద్ర తీర్థులవారి ఆశ్రయం లభించింది.

సుధీంద్రుడు కొత్త శిష్యుడైన వెంకట నాధుని ఎంతో ప్రేమగా ఆదరించాడు. శిష్యుని అసమాన్య ప్రజ్ఞాపాటవాలకు ఆశ్చర్యపోయాడు. అతని మేథాశక్తిని, శాస్త్ర జ్ఞాన ప్రావీణ్యాన్ని అభినందిం చకుండా ఉండలేకపోయాడు. జ్ఞాన వరిష్టుడైన వెంకటనాధుని వినయ విధేయతలు చిత్తశుద్ధీ గురువైన సుధీంద్ర యతీంద్రులను బాగా ఆకర్షించాయి.వయోభారంతో వున్న సుధీంద్రులు శిష్యుడైన వెంకటనాధుని ఒకరోజు చేరపిలిచి వెంకట నాథా! నేను వృద్ధాప్యంలో ఉన్నాను. ఈ శరీరం నేడోరేపో అన్నట్టుగా ఉంది. రామచంద్రమూర్తి ఆరాధన నిరంతరాయంగా కొనాగించేందుకు నా తర్వాత ఈ పీఠాధిపత్యం నీవు వహించాలి అని తన మనసులోని కోరికను బయటపెట్టాడు. తకు భార్యాబిడ్డలున్నారని కుటుంబ పోషణ చేసి వారిని సుఖపెట్టడం తన బాధ్యత అని తన అశక్తతను వెల్లడించాడు వెంకటనాథుడు. గురువుగారి కోరికను తీర్చలేకపోతున్నందుకు వ్యాకులపడుతూ ఇంటికి చేరు కున్నాడు. భార్యకేమీ చెప్పలేదు.

# వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియూ నాయకులు ఎం.రంజిత్




అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో విఓఎ ల సమస్యలపై గిరిజన సంఘం కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి ఐకెపి కార్యాలయంలో ధర్నా చేయడం జరిగింది అనంతరం ఎపిమ్ అందుబాటులో లేకపోవడంతో సి సి లు ఆనంద్. మంగళ న్న. నారాయణలకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా సిఐటియు నాయకులు ఎమ్. రంజీత. దిలీప్ కుమార్. హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంఘాల పేరుతో గ్రేడింగ్ విధానం పేరుతో కాల పరిమితి రక రకాల 15 సంఘాల కన్నా తక్కువ ఉంటే వారు విధుల నుండి తొలగించాలని ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్నివెనక్కితీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. క్షేత్రస్థాయిలో విఓఎ లే రికార్డు స్థాయి వర్క్ లు కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులను విధుల నుండి తొలగించే ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో...

విఓఎలు ఎస్.కొండబాబు. దొన్ను. రత్న. చిన్నారి. శిరీష. సింహాచలం. అర్జున్ విఓఎ లు సిఐటియు కార్యదర్శి డి. గంగరాజు. గిరిజన సంఘం నాయకులు జన్ని. సుబ్బారావు ఎస్. నాగులు. రాజు పాల్గొన్నారు.

# కొండకమర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి




అరకులోయ : అరుకు నియోజకవర్గ పరిధిలో గల కొండ కమ్మర్ లను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఇటీవల మన్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు సర్వేనిర్వహణ చేపట్టారు ఎమ్మెల్యే పాల్గొన్న ఆదేశాల మేరకు గురువారం అరకు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కొర్రా గాసి అధ్యక్షతన మాడగడ పంచాయితీ మాడగడ గ్రామంలో ఈ సందర్భంగా సందర్శించి మాట్లాడారు. దశాబ్దాల పాటు ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో నివసిస్తూ ఎన్నో ఏళ్ల నుంచి ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్న ఎస్టీ జాబితాలో లేకుండా వేరే జాబితాలో లేకుండా రిజర్వేషన్ లేకుండా అటు ఇటుగా మధ్యలో ఉన్న కొండకమర్ల జీవితం వర్ణనాతీతం అన్నారు.ఎన్నికల ప్రచారంలో అరకు ఎమ్మెల్యే పాల్గొన్న మా ప్రభుత్వం రాగానే తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి పెట్టి తమకు న్యాయం చేస్తామన్న మాట పట్టుదలతో ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వ అధికారులు మన్యంలో పర్యటించనున్నారు.

ఈ పర్యటన కార్యక్రమంలో....

స్థానిక సర్పంచ్ జ్యోతి. చైర్మెన్ శ్రీను. సీనియర్ నాయకులు లక్ష్మణ్. బాలరాజు అప్పలస్వామి గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గణితం పట్ల భయాన్ని తొలగించాలి



కాకినాడ : విధ్యార్థులకు గణితం పట్లా భయన్ని తొలగించాలని సమగ్ర శిక్ష జిల్లా అకాడమిక్ పర్యవేక్షణ అధికారి పి.గిరిధరరావు పిలుపునిచ్చారు. స్థానిక అడ్వాన్సడ్ ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, శ్రీనగర్ కాకినాడ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త సాంకేతిక మండలి, విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల గణిత బోధనోపకరణాల శిక్షణ ముగింపు కార్యక్రమం గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా పి.గిరిధరరావు మాట్లాడుతూ వినూత్న పద్దతి లో విధ్యార్థులకు గణిత బోధన చేయలన్నరు. గణితం పట్లా ఆశక్తి పెంచాలని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసినా వార్డు కార్పరేటర్ ఎన్.వి.సాయిబాబా మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం ప్రతి ఒక్కరికి ఉపయోగం అన్నరు. ప్రతి విధ్యార్థి గణితం లో నైపుణ్యం సాధించాలని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసినా గణిత అవధాని తోటకూర సాయిరామకృష్ణ మాట్లాడుతూ గణిత పరిజ్ఞానం తో ఏ వృత్తిలోనైనా విజయం సాధించవచ్చు అన్నరు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నూకరాజు మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో గణితన్ని భోదించలన్నరు.

# జిరాయితీ భూముల్లో నుంచి దర్జాగా ఇసుక తరలింపు

## పట్టించుకోని అధికారులు



ఇసుకను తరలిస్తున్న దృశ్యం

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామంలో జిరాయితీ భూముల్లో ఉన్న ఇసుకను రోలుగుంట మండలానికి చెందిన వ్యాపారస్తులు దర్జాగా తరలించుకుపోతున్నారు. అయినా రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జిరాయితీ భూముల్లో సైతం ఇసుకను వ్యాపారులు వదలడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాను అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



# విశాఖ డైరీలో పాలు పోస్తే లీటర్ కు 70 రూపాయలు

### ఏరువాక బోనస్ గా 15 కోట్ల 90 లక్షలు ఉచితంగా పంపిణీ

### పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నా డైరీ చైర్మన్ వైస్ చైర్మన్



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : పాడి రైతులకు శుభవార్త నేటి నుండి విశాఖ డైరీ లో పాలు పోస్తే లీటర్ కు 70 రూపాయలు చెల్లిస్తామని విశాఖ డైరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ వెల్లడించారు. గురువారం ఆయన డైరీ ప్రాంతీయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విపత్కర కరోనా సమయంలో డైరీ ఉన్నప్పటికీ పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసీరావు వైస్ చైర్మన్ ఆడారి ఆనంద్ సంయుక్తంగా నిర్ణయం తీసుకొని గతంలో ఎన్నడూ లేనివిధంగా చరిత్ర సృష్టించేందుకు ఒకేసారి ఐదు రూపాయలు రేటు పెంచి పాడి రైతులకు ఇస్తున్నారన్నారు.గేదె పాలు పోస్తే లీటర్ కు 70 రూపాయలు,ఆవు పాలు పోస్తే లీటర్ కు 35 రూపాయలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. నేటి నుండి నర్సీపట్నం పరిధిలోని ఆరు మండలాలకు రెండు కోట్ల యాభై లక్షలు ఏరువాక బోనస్ గా ఉచితంగా పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. రాబోయే కాలంలో 59 సంవత్సరాల లోపు ఉన్న సుఖీభవ కార్డు కలిగిన వారందరికీ లక్ష రూపాయల చొప్పున వైద్యసహాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలో ప్రచార కరపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

### నూతన విద్యా విధానం పేరుతో

# పటిష్టంగా ఉన్న ప్రాథమిక విద్యను విడగొట్టి

### పేద విద్యార్థులకు చదువు దూరం చేయొద్దు : యుటిఎఫ్




అనంతగిరి : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యు.టి.ఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అనంతగిరి ఎంఆర్‌సి కార్యాలయం నందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగినది. నూతన విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాలల లోని 3,4,5 తరగతులను విడగొట్టి మూడు కిలోమీటర్ల దూరం లో ఉన్న ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం ద్వారా చిన్న పిల్లలకు పాఠశాల చదువు దూరమై డ్రాపవుట్లు గా మారుతారు.దీని ద్వారా పేద ప్రజల పిల్లలకు చదువు దూరమైపోతుంది.నూతన విద్యా విధానంలో భాగమైన 3, 4,5 తరగతుల తరలింపును తక్షణమే విరమించుకోవలసిందిగా యు.టి.ఎఫ్ విజ్ఞప్తి చేస్తున్నది. అనంతరం ఎంపీడీవోకి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా సహధ్యక్షులు ఎస్.రాంబాబు అనంతగిరి మండల శాఖ అధ్యక్షులు దేముడు, ప్రధాన కార్యదర్శి రఘు, జిల్లా కౌన్సిలర్స్, మల్లేష్పి, రమణ, నగేష్, బాలకృష్ణ, లచ్చన్న, పరమేష్, సతయ్యనారాయణ, ఎస్.లచ్చన్న, భాస్కరావు, దేముడు, సిఐటియు నాయకులు గంగరాజు, నాగులు, కొండలరావు, సుబ్బారావు, అంగన్వాడీ సంఘము నాయకులు కళావతి, లక్ష్మి, అంగనవాడి కార్యకర్తలు ఎస్ఎఫ్ఐ నాయకులు, వెలుగు సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ సెల్ ఇన్‌ఛార్జ్ గా నిమ్మకాయల భాస్కర్

భీమునిపట్నం : హ్యూమన్ రైట్స్ సెల్ ఇన్‌ఛార్జ్ గా నిమ్మకాయల భాస్కర్‌ని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెచ్ఆర్‌సి నుండి నియామక పత్రం అందజేసారు. ఈ సందర్భంగా నిమ్మ కాయల మాట్లాడుతూ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచు కుంటూ అలాగే మన రాజ్యాంగంలో మానవ హక్కులు ఉన్నప్పటికీ అవి అందరికీ తెలిసేలా ఏలా వినియోగించుకొని సామాజిక హక్కులు కూడా కాపాడు కుంటూ ప్రజల్లో మానవ హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

# మోటారు సైకిళ్ల దొంగ అరెస్ట్



కాకినాడ : రోడ్ల వెంబడి పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్లను తస్కరించి సారాయి తరలింపునకు ఉపయోగిస్తున్న దొంగను గురువారం అరెస్టు చేసారు.ఈమేరకు రూరల్ సి ఐ ఆకుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక తిమ్మాపురం పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాకినాడ డిఎస్పీ వివరాలు వెల్లడించారు.సామర్లకోట గ్రామానికి చెందిన జుత్తుక అనిల్ కుమార్ రోడ్డుపై బొప్పాయి కాయలు అమ్ముతూ వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తూ ఉండేవాడు.ఇతను చెడు వ్యసనాలకు,జల్సాలకు అలవాటుపడి,సులభంగా డబ్బు సంపాదించలనే ఉద్దేశ్యంతో రోడ్లపై పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్ళ దొంగతనాలు చేసేవాడు.అలా దొంగిలించిన మోటార్ సైకిళ్ళను నాటుసారా రవాణా చేయడానికి ఉపయోగించే వాడు.ఇతనిపై జిల్లాలో 5 పోలీసు స్టేషన్లుకు సంబంధించి 6 కేసుల్లో కేసుల్లో నేరస్తుడిగా ఉన్నాడని చెప్పారు.ఈక్రమంలో జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాధ్ బాబు స్వీయపర్యవేక్షణలో చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందన్నారు.ఈనేపథ్యంలో బుధవారం తిమ్మాపురం వై.జంక్షన్ వద్ద నేరస్తుడిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.ఇతని వద్దనుండి రూ.1లక్ష 95వేలు విలువ చేసే 5మోటారు సైకిళ్లను రూ.15వేలు విలువచేసే నాటు సారాను స్వాదీనపరచుకొన్నట్లు తెలిపారు.కేసును చాకచక్యంగా చేదించి నేరస్తుడిని అరస్ట్ చేసిన తిమ్మాపురం ఎస్.ఐ ఎన్.రామకృష్ణ, క్రైమ్ పార్టీ సిబ్బందిని ఈసందర్భంగా అభినందించారు.

# రైవాడ జలాశయానికి అభివృద్ధి గండం..!

## -నిధులు మంజూరు అయిన.. కానరాని పనులు - కరోనా షాక్ తో అధికారులకు తప్పని తిప్పలు





దేవరాపల్లి : అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు రైవాడ జలాశయానికి అభివృద్ధి గండం పట్టింది. జలాశయం అభివృద్ధి కోసం మంజూరైన పలురకాల నిధులు ఖర్చు చేయక నిరుపయోగంగా ఉన్నాయి. ఇవి ఖర్చు చేస్తేనే తప్ప రైవాడ కు కనీస అవసరాలు తీరవు. కరోనా షాక్ తో జైకా నిధులు మురుగు పోతున్నాయి. ఈ కథనానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వ ప్రాజెక్టు ప్రత్యేక నిధులతో ర్యాంపు, ప్రొటెక్షన్ వాల్, డైకీ పనులు మరమ్మతుల కోసం రూ. 28 లక్షలతో పనులు ఈ ఏడాది మార్చిలో ప్రారంభించడం జరిగిందని జలాశయం బి.మాధవి తెలిపారు .కరోనా వైరస్ కారణంగా పనుల్లో జాప్యం జరగడం వాస్తవమేనని అయినప్పటికీ మా సిబ్బంది చొరవ చూపి జలాశయం ఏఈఈ జీ. కార్తీక్ ఆధ్వర్యంలో ర్యాంపు పనులు 106 మీటర్లు వేశారు. అలాగే ఏఈఈ పి.అరుణ ఆధ్వర్యంలో 140 మీటర్ల ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులు జరిగినట్లు తెలిపారు. జలాశయం కు జీనబాడు సమీపంలో డైకీ పనులు నిలిచాయని, ఈ పనులకు కరోనా వైరస్ కారణంగా నిలిచినట్లు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. అలాగే పంట కాలువ ఆధునీకరణ పనులు కోసం రూ. 30 కోట్లు రూపాయలు జై కా నిధుల నుంచి పనులు ప్రారంభించడం జరిగిందని, ఎప్పటి వరకు 200 మీటర్లు వరకు పనులు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ పనులు కోసం ఆమె గణాంకాల ప్రకారం సుమారుగా కోటిన్నర రూపాయల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. అలాగే జలాశయం మరమ్మతు పనుల(మెయింటినెన్స్ వర్క్) కోసం రూ.80 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా కెనాల్ గేట్లు, హ్యాండ్ స్విల్ఫ్లో గేట్లు పలు మరమ్మతు పనులకు ఈ నిధులు వినియోగించనున్నట్లు ఆమె తెలిపారు. కేవలం కరోనా వైరస్ వలనే పనులకు అంతరాయం కలుగుతుందని త్వరలోనే ఈ పనులన్నీ పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.

**ఖరీఫ్ సీజన్ కు సాగునీరు అందిస్తాం..** : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు తప్పక అందిస్తామని ఇందు కోసం రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని ప్రభుత్వవిప్ మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు ఈ విషయమై అధికారులకు తెలియజేయడం జరిగింది. అని ప్రభుత్వవిప్ ఆదేశాల మేరకు పంట కాలువ ఆధునీకరణ పనులను నిలిపివేసి ఖరీఫ్ సీజన్ కు సాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతుల పంట కాలం అనంతరం మరల పంట కాలువ ఆధునీకరణ పనులు ప్రారంభించడం జరుగుతుంది అని ఆమె తెలిపారు.

## అభ్యంతరాలకు 31 వరకు గడువు పెంపు

విజయనగరం : విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ (వీఎంఆర్) డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్-2041కి సంబంధించి సలహాలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణకు ఈ నెల 31 వరకు గడువు పొడిగించినట్లు వీఎంఆర్‌డీఏ కమిషనర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. డ్రాఫ్ట్ మాస్టర్‌ప్లాన్ వీఎంఆర్‌డీఏ వెబ్‌సైట్, వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, అందుబాటులో ఉంచామన్నారు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు

మాకవరపాలెం : మాకవరపాలెం ఎస్సైగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను మాకవరపాలెం మండల టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో తమ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఎస్సైని కలిసిన వారిలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు, అల్లం పల్లి వెంకట రమణ ఉన్నారు.


ఎస్సైకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీడీపీ నాయకులు

# భవిత కేంద్రం లో ఉన్న దివ్యాంగులకు పుస్తకాలు పెన్సిల్ లు పంపిణీ

భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న భవితా కేంద్రం లో భీమిలి వై .ఎస్ .ఆర్ .సి .పి బి సి సెల్ అధ్యక్షుడు వాసుపల్లి కొండబాబు (నితిన్) పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు ఐ ఈ ఆర్ పీ కేజియా కుమారి లో సమక్షంలో పుస్తకాలు పెన్సిల్ లు. పెన్నులు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కె ఏ బాలా మణి, భీమిలి జి.వి.ఎం.సి .3వ వార్డు వై.ఎస్.ఆర్‌సీ.పీ నాయకులు అల్లిపిల్లి నరసింగరావు, కదిరి ఎల్లాజీ, వాసుపల్లి ఎల్లాజీరావు. (రంగ), ఆర్ ప్రభాకర్ నాయుడు, ఏ.సూర్య ప్రకాశరావు, కాసరపు ఎల్లాజీ, వాడ మొదల జగ్గారావు, కందివలస నరేంద్ర కుమార్, మైలపల్లి ఆదిశేషు, వై. అచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.



# 11వరోజు ఆదివాసి మహిళ న్యాయ పోరాట దీక్ష



అనంతగిరి (అరకు లోయ నియోజక వర్గం) : విశాఖ జిల్లా ఏజెన్సీ హుకుంపేట షాపు కూల్చి వేసిన ఘటనలో ఆదివాసి మహిళ న్యాయ పోరాట దీక్షకు 11వ రోజుకు చేరింది. దీక్షలకు ప్రతి పక్ష పార్టీల నాయకులు మద్దతు తెలియ జేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గారు, ఎంపీ మాధవి గారు లకు మాత్రం చీమ కుట్టినట్లు లేకపో వడం బాధాకరం అన్నారు. ఆది వాసుల అభివృద్ధికి, ఎన్నో చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ఆది వాసి ప్రజా ప్రతినిధులు ఆదివాసులకు అన్యాయం జరిగితే మాత్రం పట్టనట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే, ఎంపీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి స్పందించి న్యాయం చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు హక్కులు అమలు కాకుండా ఉన్నా, వాటిని అమలు చేయాల్సిన వైసీపీ జగన్ ప్రభుత్వం, అమలుచేయడంలో విఫలంఅవుతున్నారు అనిలేదనిదుయ్యబట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం ను ఉల్లంఘించి ఆదివాసేతరుల పల్లపు లు అనేక అక్రమ నిర్మాణాలు చేస్తున్న, రెవెన్యూ అధికారులు తహసిల్దార్ వీఆర్వోలు వారి వద్ద నుండి లక్షల్లో ముడుపులు తీసుకుని వారు కట్టుకుంటున్న ఇల్లు షాపులను కట్టే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ఆదివాసుల ఇల్లు కట్టుకుంటే వాటిని వెంటనే తొలగిస్తున్నారు. ఏజెన్సీలో ఆదివాసుల కు రక్షణ లేకుండా పోతున్నది. తక్షణమే అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆదివాసులకు న్యాయం చేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. ఆదివాసేతరుల పల్లపు లు పై కేసులు నమోదు చేసి వారు అక్రమంగా చట్ట వ్యతిరేకంగా కట్టుకున్నా షాపులను కూల్చాలని, డిమాండ్ చేశారు .ఇకపై ఏజెన్సీలో ఆదివాసేతరుల పల్ల పులు ఇల్లులు షాపులు కట్టుకునేందుకు నిషేధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ సూడిపల్లి కొండలరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు యువత అధ్యక్షులు పల్టాసింగి కామేష్, పి.స్వామి, కోపరేటివ్ బ్యాంక్ వైస్ సర్పంచ్ టీ నూకరాజు మహిళా నేతలు కంబిడి లత కుమారి, కూడి రవణమ్మ, పి మోహన్ బాధితులు బాధితుల కొర్లబు సూర్య మణి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న సిబ్బందికి ఆనందయ్య మందు మాస్కులు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



సింహాచలం : సింహగిరి కొండపైన ఉన్న ఉద్యోగులు నిత్యం జన సంద్రం లో రద్దీగా ప్రజలు మద్యలో గడుపుట వలన కరోనా ప్రబలకుండా ఉండుటకు మన రాష్ట్రం వాసి ఆనందయ్య గారు తయారు చేసిన మందు ను 98వ వార్డు కార్పొరేటర్ పీ వీ నరసింహం టీడీపీ విశాఖ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ నెల్లూరు నుండి రప్పించి సిబ్బందికి పంపిణీ చేపట్టారు పిన్నమనేని శ్రీనివాస్‌రావు తరుపున ఎన్ 95 మాస్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గుడిడి.బాబు కాసు.గోపాల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు కట్టుకోవాలి

## పాడేరు గృహనిర్మాణశాఖ ఈఈ, రఘుభూషణరావు



అనంతగిరి : అనంతగిరి మండలం లోని 24 గ్రామ పంచాయతీలకు పిఎం ఈ వై స్కీమ్ కింద2021 ఇండ్లు మంజూరైనాయని పాడేరు గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘుభూషణ రావు తెలిపారు ఈ రోజు చిలకల గెడ్డ కాశీపట్నం కొత్తూరు గ్రామ పంచాయతీల ఇల్లు కట్టుకోవాలని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో లో అరకు డిఈఈ కన్నం నాయుడు, అనంతగిరి, ఏఈఈ ప్రసాదు వర్క్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరవు, కొత్తూరు సర్పంచ్ సారసీతయ్య పాల్గొన్నారు.



# నాటు సారాతో రాటు తేలకండి

*- కుటుంబాలను కాపాడుకోవడానికి నాటుసారాను విడనాడండి.*

*- రూరల్ ఎస్ఐ రమేష్ హితవు*



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : మండలంలో వేములపూడి పంచాయతీ అప్పనపాలెం వద్ద గురువారం రూరల్ ఎస్ఐ రమేష్ తన సిబ్బందితో కలసి 1000 లీటర్ల సారాపులుపు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం రూరల్ ఎస్ఐ రమేష్ అందించిన వివరాలు ప్రకారం తమకు ముందుగా వచ్చిన సమాచారం మేరకు వేములపూడి పంచాయతీ అప్పనపాలెం గ్రామం దగ్గరలో బెన్నయ్య శెట్టి జిడితోట్లల్లో తనిఖీ చేయగా గోతుల్లో ప్లాస్టిక్ కవర్లలో సారా తయారీకి సిద్ధం చేసిన బెల్లం పిలుపును కనుగొనడం జరిగిందన్నారు. వెంటనే తన సిబ్బందితో కలసి కవర్లలో ఉన్న పులుపును పరబోసి, కవర్లను తగలబెట్టడం జరిగిందన్నారు. ఆ నిల్వ ఉంచిన సారా పులుపు ఎవరిదన్న కోణంలో దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు. నర్సీపట్నం రూరల్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

### భూసేకరణ వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి

# రహదారి పనులను ప్రారంభించాలి

## - సీపీఎం కార్యదర్శి ఎస్.బి.పోతురాజు



అనంతగిరి,(అరకులోయ నియోజకవర్గం) : డుంబ్రిగుడ మండల పరిధిలోను అరకు, కూరిడి, పంతేలసింత, అంత్రి గుడ, డుంబ్రిగుడ, బల్లు గుడా,బిల్లపుట్, కింసుమండ గ్రామాల పరిదిలోను భూములు, ఇల్లులు, చెట్లు కోల్పోయిన గిరిజనుల రైతు లకు నష్టపరిహారం ఇవ్వకుండ జాతీయరహదారి నిర్మించరాదని పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ డుంబ్రిగుడ మండల పర్యటన కు వచ్చిన సందర్భంగా డుంబ్రిగుడ సీపీఎం మండల కార్యదర్శి ఎస్.బి.పోతు రాజు మరియు గిరిజనసంగం రాష్ట్ర కమిటి సభ్యుడు టి.సూర్య నారా యణ పిర్యాదు చెయడమైనది జాతీయ రహదారి ఇరు వైపులా భూములు, ఇల్లులు, షాప్స్ మరియు చెట్లు నష్టపోతున్న గిరిజనులకు 2013 భూసేకరణ చట్టప్రకారం...

నష్ట పరిహారం చెల్లించలని పిర్యాదు చెయ్య డమైనది. జాతీయ రహదారి నిర్మాణంలో ఇరువైపులా నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా జాతీయరహదారి కాంట్రాక్టర్ నిర్మించడంపట్ల గిరిజనులు తీవ్రముగా నష్టపోతున్నారని 2013 బూసేకరణ చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించి రహదారి నిర్మాణం చేయాలని అంత వరకు రహధారి నిర్మాణ పనులు ఆపాలని సబ్ కలెక్టర్ కి పిర్యాదు చేయడమైనది,

# ఏప్రిలియా ఎస్ఎక్స్ఆర్ 125 విడుదల చేసిన పియాజ్జియో






విశాఖపట్నం : భారతదేశంలో ఏప్రిలియా ఎస్ ఎక్స్ ఆర్ 125 విడుదలచేసిన పియాజ్జియో ఏప్రిలియా ఎస్ ఎక్స్ ఆర్ 125 ప్రారంభ ధర 1,16,099 రూపాయలు, ఎక్స్ షోరూమ్ - విశాఖపట్టణం. ్ర ఏప్రిలియా నుంచి ప్రీమియం ఆఫరింగ్ ను భారతదేశ వ్యాప్తంగా అన్ని డీలర్ షిప్ ల వద్ద మరియు తమ వెబ్ సైట్ ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చు.

పూనె, 28 డిసెంబర్ 2020 : ఏప్రిలియా ఎస్ ఎక్స్ ఆర్ 125ను నేడు ఆవిష్కరించినట్లు పియాజ్జియో ఇండియా నేడు వెల్లడించింది. అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తోన్న ఈ ప్రీమియం స్కూటర్ ఇప్పుడు 1,16,099 రూపాయల ధరలో (ఎక్స్ షోరూమ్, పూనె) లభిస్తుంది. దీనిని తొలుత 5 వేల రూపాయల మొత్తం చెల్లించి భారతదేశవ్యాప్తంగా ఉన్నటువంటి సంస్థ డీలర్ షిప్ లు లేదా ఈ-కామర్స్ వెబ్ సైట్ https:// Aprillaindia.com వద్ద కూడా బుక్ చేసుకోవచ్చు. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఏప్రిలియా ఎస్ ఎక్స్ ఆర్ 125లో ఏప్రిలియా యొక్క తాజా అంతర్జాతీయ డిజైన్ భాషను జొప్పించారు. దీనిలో అత్యున్నత పనితీరు కలిగిన సింగిల్ సిలెండర్, 4 స్ట్రోక్, ఎయిర్ కూల్డ్, మూడు వాల్వ్ ఫ్యూయల్ ఇంజెక్షన్ స్వచ్ఛమైన ఉద్గారాల ఇంజిన్ సాంకేతికత ఉంది. ఇది అత్యున్నత శక్తి 9.52 పీఎస్ ను 7600 ఆర్ పి ఎం వద్ద ఉత్పత్తి చేస్తుంది. అసాధారణ సవారీ అనుభవాలను, అత్యున్నత స్థాయి సౌకర్యం సైతం అందించడానికి ఏప్రిలియా ఎస్ ఎక్స్ ఆర్ 125లో అతిపెద్ద, పొడవైన, సౌకర్యవంతమైన, ఆకర్షణీయమైన సీట్లు ఉన్నాయి. ఇవి లెదర్ స్యూడ్ అనుభూతులను అందించడంతో పాటుగా మహోన్నత పనితనాన్ని సైతం అందిస్తుంది. ఇది శక్తివంతమైన ప్రీమియం అనుభూతులను ఎస్ ఎక్స్ ఆర్ 125కు అందిస్తుంది. ఈ స్కూటర్ ఏడు లీటర్ల ట్యాంకు సామర్థ్యంతో వస్తుంది. ఈ సందర్భంగా శ్రీ డియాగో గ్రాఫీ, ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, పియాజ్జియో ఇండియా మాట్లాడుతూ "అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మా ప్రీమియం స్కూటర్ ఏప్రిలియా ఎస్ ఎక్స్ ఆర్ 125ను భారతదేశంలోని మా వివేకవంతులైన వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల మేము చాలా ఆనందంగా ఉన్నాం. భారతదేశం కోసం ఇటలీలో డిజైన్ చేయబడిన ఏప్రిలియా ఎస్ ఎక్స్ ఆర్ 125 మహోన్నత శైలి, అత్యున్నత పనితీరు, అసాధారణ సౌకర్యం ప్రదర్శిస్తుంది. భారతదేశ వ్యాప్తంగా డీలరుషిప్ అందరి వద్ద లభ్యమవుతున్న ఈ స్కూటర్ భారతీయ ప్రీమి యం ద్విచక్ర వాహన మార్కెట్ లో అత్యున్నత ప్రమాణా లను నెలకొల్ప గలదని మేము నమ్ముతున్నాము మరియు భారత దేశం కోసం పియాజియో యొక్క రాబోవు ప్రణాళి కలకు ఇది నిదర్శనం గానూ నిలువనుంది" అని అన్నారు.

భారీ 210 చదరపు సెంటీమీటర్ల బహుళ పనితీరు కలిగిన పూర్తి డిజిటల్ క్లస్టర్ డిస్ ప్లే కలిగిన ఎస్ ఎక్స్ ఆర్ 125లో పలు ఫీచర్లు అయినటువంటి డిజిటల్ స్పీడ్ ఇండికేటర్, ఆర్ పీఎం మీటర్, మైలేజీ ఇండికేటర్, యావరేజ్ స్పీడ్ మరియు టాప్ స్పీడ్ డిస్ ప్లే, డిజిటల్ ఫ్యూయల్ ఇండికేటర్, ఇంజిన్ మల్టీఫంక్షన్ ఇండికేటర్ మొదలైనవి ఉన్నాయి. వినియోగదారులు మొబైల్ కనెక్టవిటీ యాక్సరీని సైతం ఎంచుకోవచ్చు. ఇది యూజర్ల మొబైల్ ను స్కూటి అనుసంధానిస్తుంది మరియు లొకేట్ చేసేందుకు సైతం అనుమతిస్తుంది. అవసరమైన సందర్భాలలో సెక్యూరిటీ అలారం సైతం మోగించడంతో పాటుగా ఇంకెన్నో చేస్తుంది.

దీనియొక్క వినూత్నమైన, సరిపోల్చలేనటువంటి లుక్స్ ను మూడు కోట్ హెచ్ డీ బాడీ పెయింట్ ఫినిష్ తో కాంప్లిమెంట్ చేశారు. ఏప్రిలియా యొక్క సిగ్నేచర్ గ్రాఫిక్స్ ఇది ప్రదర్శించడంతో పాటుగా మాట్ బ్లాక్ డిజైన్ ట్రైమ్స్ ను ఇది కలిగి ఉంటుంది. దీనితో పాటుగా క్రోమ్ ఎలిమెంట్స్ సైతం ఉన్నాయి.

**PLOTS FOR SALE**
CONTACT FOR VUDA APPROVAL PLOTS
*Visakhapatnam to 40km - with Gated - Community*
**U.V.RAMANA**
**9885788083**

## పార్లమెంట్ సమావేశాలపై ముఖ్యమంత్రి సమావేశంలో ఎంపీ మాధవి



హాజరైన ఎంపీ మాధవి

కొయ్యూరు : త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా పార్టీ లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దిశానిర్దేశ సమావేశంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవితో పాటు సహచర ఎంపీలు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను చెత్త పన్ను వ్యతిరేకంగా సీపీఐ ప్రచార జాత




సామర్లకోట : రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆస్తి విలువ పన్ను చెత్త పై పన్ను ను వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రచార జాత ను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తోంది .దాంట్లో భాగంగా గురువారం ఉదయం సామర్లకోటలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య ప్రారంభించారు.పట్టణంలో ఇంటింటికి షాప్‌కి కరపత్రాలు పంచాలన్నారు.ప్రజలందరూ అర్థం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధపడాలని అన్నారు.కరోనా కష్టకాలములో ప్రజలకు పనులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఈసమయంలో ఆస్తిపన్ను చెత్త పన్ను విధించడం దారుణం అన్నారు.

వెంటనే వీటిని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీలు ఆస్తిపన్ను విధింపుపై అవగాహన సదస్సు నిర్వహించాలని ప్రజలకు అనుమానాలు నివృత్తి చేయవలసిన అవసరం ఉందన్నారు.లాక్ డౌన్ సమయంలో డ్రాఫ్ట్ ప్రకటన ఇచ్చిన విషయం ఎవరికీ తెలియదని ప్రజలను మోసం చేసే విధంగా పాలకుల వైఖరి ఉందన్నారు కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మేయర్ ఈపన్ను విధింపులపై మాకు సహకరించి ప్రజలకు భారం పడకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ,పెద్దాపురం నియోజకవర్గ కార్యదర్శి పెద్ది రెడ్ల సత్యనారాయణ,పార్టీ సీనియర్ నాయకులు రామదాసు ,ఏఐటియుసి జిల్లా కోశాధికారి బోడకొండ సామజిక హక్కుల వేదిక నాయకులూ అడియారపు శ్రీను ,బాదరావు లోవరాజు అర్జున్ రావు రమణ తదితరులు పాల్గొన్నారు

## చోడవరంలో ఘనంగా
# జగన్నాథస్వామి ఉత్సవాలు
### వరాహ అవతారంలో జగన్నాథుని దర్శనం



వరాహ అవతారం అలంకరణ లో దర్శనమిచ్చిన బలభద్ర ,సుభద్ర, సమేత జగన్నాథస్వామి వారు

చోడవరం : జగన్నాథ స్వామి వారి దశావతారాల ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కేశవ స్వామి వారి ఉప ఆలయం లోని జగన్నాథ స్వామి వారు గురువారం వరాహ అవతార అలంకరణలో...

భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం రామకృష్ణ ఆచార్యులు, సుదర్శనం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారికి విశేష పూజలు , అభిషేకాలు జరిపి, అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. చోడవరం తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి ఎస్.వి.వి.సత్యనారాయణ మూర్తి స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు, ఆలయ గౌరవ అధ్యక్షులు పప్పల జయదేవ్, దేవస్థానం చైర్మన్ అలమండ ఈశ్వరరావు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు సౌకర్యం లేని
# సీతంపేట గ్రామం ప్రజలు ఆవేదన



అనంతగిరి : అనంతగిరి మండలం, కాశీపట్నం పంచాయితీ,సీతంపేట గ్రామానికి సుమారు వంద సంవత్సరాల క్రితం నుండి రోడ్డు సౌకర్యం లేదు.గ్రామంలో ఉండే ప్రజలకు కోవిడ్-19 వ్యాక్సిన్ వేయుటకు వైద్య సిబ్బంది రావటం జరిగింది.వైద్య సిబ్బంది మా గ్రామానికి రావడానికి చాలా ఇబ్బంది పడ్డారు.వచ్చే సమయంలో వర్షం పడడంతో ఉన్న మట్టిరోడ్డు బురదైంది.వాహనంవెళ్ళే మార్గం లేకపోవడం వల్ల చాలాఇబ్బందికరంగా మారడం జరిగింది .వైద్య సిబ్బంది వెళ్ళేమార్గం లేక చాలా ఇబ్బంది పడ్డారు. గ్రామంలో ప్రజలు వైద్య సిబ్బంది వాహనానికి వెళ్ళాడానికి అప్పటికప్పుడు దారి చేస్తూ వైద్య సిబ్బంది వాహనాని గుమ్మకోట మెయిన్ రోడ్డుకు పంపించడం జరిగింది. అధికారులకు ఎన్నో సార్లు రోడ్డు సౌకర్యం కల్పించండి అని చెప్పడం జరిగింది.కాని రోడ్డు సౌకర్యం కల్పించలేదని ఆవేధన చెందుతున్నారు. అలాగే తరాలు మారిన ప్రభుత్వాలు ఎన్ని మారిన మాకు రోడ్డు సౌకర్యం కల్పించే నాథుడే లేరని గ్రామంలో ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.గతంలో అరుకు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ శెట్టి ఫాల్గుణ కూడా మా గ్రామానికి వచ్చినప్పుడు,రోడ్డు సౌక ర్యం కల్పించమని ప్రజలందరూ కలిసి చెప్పడం జరిగింది. శ్రీ గౌరవ అరుకు నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ శెట్టి ఫాల్గుణ కూడా హామి కూడా ఇవ్వడం జరిగింది.కాని ఇప్పటి వరకు ఎటువంటి రోడ్డు సౌకర్యం కల్పించలేదు. గ్రామంలో ప్రజలు జ్వరాల భారినపడినా సకాలంలో హాస్పిటల్ వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుంది.గతంలో మాలేరియా భారినపడి వాంతులు,విరేచనాల తో సకాలంలో హాస్పటల్కి వెళ్ళలేక చాలా మంది చనిపోవటం జరిగింది. అలాగే గర్భిణీలు మార్గం మద్యలో డెలివరీలు అవుతున్నారు. అందుకు దయించి,ఇప్పటికైన శ్రీ గౌరవనీయులు అరుకు శాసన సభ సభ్యులు శ్రీ శెట్టి ఫాల్గుణ మరియు అధికారులు,మా యొక్క పరిస్థితికి స్పందించి,రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలందరూ కోరుచున్నాము.

# వికలాంగులకు చేయూత నిచ్చిన యువత



నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : మాకవరపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో యూత్ ఫర్ సేవ వాలంటీర్లు ఆధ్వర్యంలో వికలాంగుల కుటుంబాలకు నెల రోజులకు సరిపడు నిత్యావసర సరుకులను మాకవరపాలెం ఎస్సై పి.రామకృష్ణ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కరోనా సమయంలో ఉపాధి కోల్పోయిన కుటుంబాలను, వికలాంగుల కుటుంబాలను ఆదుకుంటున్న యూత్ ఫర్ సేవ చేసే సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా వాలంటీర్లు వబ్బలరెడ్డి పవన్‌కుమార్, హేమంత్, సుబ్రమణ్యం, సతీష్, పుండరీక్ష, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 19 నుండి గురుకుల విద్యాలయాల
# ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు జారీ
### - ఆం.ప్ర.సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త వై.యశోధలక్ష్మి

శ్రీకాకుళం : జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులు ఈ నెల 19 నుండి తమ హాల్ టికెట్లను సంబంధిత వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త వై.యశోధలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన జారీచేసారు. 2021 -22 విద్యా సం.నకు గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఐఐటి - నీట్ కళాశాలలో మొదటి సంవత్సరం నందు ప్రవేశ పరీక్ష కొరకు బాలబాలికలు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించుటకు ప్రవేశ గడువు ఈనెల 15తో ముగిసిందని అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష జూలై 29న ఉదయం 10.00గం.ల నుండి మధ్యాహ్నం 12.00గం.ల వరకు, 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఆగష్టు 1వ తేది ఉదయం 10.00గం.ల నుండి మధ్యాహ్నం 12.00గం.ల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. కావున ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకున్న 5వ తరగతి విద్యార్ధులు https://apgpcet.apcfss.in వెబ్ సైట్ నుండి, ఇంటర్ ప్రథమ సం.రం విద్యార్ధులు వెబ్ సైట్ ద్వారా ఈ నెల 19 నుండి తమ హాల్ టికెట్లను పొందవచ్చని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

## బీసీ సంక్షేమ సంఘం నాయకుల అన్నదానం



సింహాచలం : 98వ వార్డు సింహాచలంలో గురువారం ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘము అధ్యక్షుడు రథసారథి కేశన శంకరరావు జన్మదిన వేడుకల్లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాస రావు గారు విశాఖ జిలా ప్రధాన కార్యదర్శి గొర్లె శ్రీనివాస నాయుడు అద్వర్యం లో సింహాచలం లో అనాదులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విశాఖ సిటీ కార్యదర్శి లోగిస గణేష్ గారు చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ్ ప్రసాద్ బంటుబిల్లి, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రత్నాకర్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి : అనకాపల్లి వై ఎస్ ఆర్ సి పి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ జన్మదిన వేడుకలు.

గురువారం ఘనంగా నిర్వహించారు. స్దానిక గవరపాలెం 80 వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమా భాస్కర్




నివాసం వద్ద కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. అనంతరం ధియోటర్ వర్కర్స్‌కి కిరాణా సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కొణతాల మురళీ కర్రి శివుడు కెఎం. నాయుడుగారు, శ్రీ రాము, ఈశ్వరరావు, సంతోష్, సునీల్, రవి,పెట్ల నాగేశ్వరరావు,కర్రి మోదినాయుడు, డి.వి. నర్సింగరావు, పోతిన శ్రీను, బీశెట్టి కృష్ణ అప్పారావు, కృష్ణమరాజు, వేగి త్రినాధ్, పెంటకోట సన్యాసిరావు,పెతకంశెట్టి శ్రీను, విల్లూరి నారాయణరావు, ,విల్లూరి శేఖర్, కొణతాల చందు, సంతోష్, కిరణ్, శ్యామ్, విల్లూరి వారి వీధిలో వున్న మహిళలు మరియు దాడి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను నట్టేట ముంచిన వైఎస్ జగన్
## కాకినాడ ఎంపీ నివాసం వద్ద ధర్నా
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య




కాకినాడ : ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో వైఎస్సార్సీపీ ఎన్నికల మ్యానిఫెస్టోలో గత 7సంIIలుగా ప్రతిరోజు చస్తూ బ్రతుకుతున్న అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి మొత్తాన్ని చెల్లిస్తానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత వారందరినీ నట్టేట ముంచారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావుల వెంకయ్య విమర్శించారు.స్థానిక కాకినాడ ఎంపీ వంగా గీత నివాసం వద్ద అగ్రిగోల్డ్ భాదితులు ధర్నా చేసారు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకత్వంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్లు 2021 ఆగస్టు మాసంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అప్రక్రియ ప్రారంభించలేదని అన్నారు.హైకోర్టు ఆదేశాల మేరకు గత మార్చి 31లోగా సిఐడి పోలీసు బృందాలతో బాండ్లు పరిశీలన నేటికీ ప్రారంభం కాలేదన్నారు. బడ్జెట్లో 2వ బడ్జెట్లో 200 కోట్లు కేటాయించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. సంక్షేమ పథకాల క్యాలెండర్లు అన్ని వాగ్దానాలు అమలు చేస్తున్న అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో ప్రభుత్వం తల్లి ప్రేమ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు.ఆత్మహత్యతో గుండెపోటుతో మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా అని చెప్పిన వాగ్దానం ఏఒక్కరికి అమలు చేయలేదని రావుల వెంకయ్య విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తు ఆందోళన చేస్తామని అన్నారు.

# స్వచ్ఛభారత్ పై 'ప్రతిజ్ఞ'



విశాఖపట్నం : స్వచ్ఛభారత్ పై "ప్రతిజ్ఞ" చేయించిన మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి. గురువారం ఆమె జివిఎంసి సమావేశ మందిరంలో హెచ్.పి.ఎల్.సి. వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ భారత్ "ప్రతిజ్ఞ" కార్యక్రమం జివిఎంసి కమిషనర్ డా.జి. సృజన, హెచ్.పి.సి.ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నదాస్ తో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్వాతంత్ర సాధన తో పాటు పరిశుభ్రతకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని వారి కలలను మనం నెరవేర్చాలని, అందుకు ప్రతి ఒక్కరూ సంవత్సరములో వంద రోజులు, ప్రతి వారంలో రెండు గంటలు శ్రమదానం చేసి, పరిసరాల పరిశుభ్రత పాటుపడాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, తమ వీధిని పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, అప్పుడే మన సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని తెలిపారు. హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం వారు రూ.48లక్షలతో మల్కాపురం, శ్రీహరిపురం, గొల్లపాలెం, యారాడ ప్రాంతాలలో నిర్మించిన కంటైనర్లతో కూడిన ప్రజా మరుగుదొడ్లను మేయర్, కమిషనర్ కలసి ప్రారంభించారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు హెచ్.పి.సి.ఎల్ వారు చాలా సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారని అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇక ముందు ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని వారిని కోరారు.

అనంతరం, జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ లో హెచ్.పి.సి.ఎల్ వారు కొన్ని సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాలు చేస్తున్నారని, అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు "ప్రతిజ్ఞ" కార్యక్రమంను దాదాపు 18వేల మంది యాప్ ద్వారా వీక్షించి, "ప్రతిజ్ఞ"లో పాల్గొన్నారని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, ఇందుకు ప్రజల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని, స్వచ్ఛభారత్ లో జివిఎంసికి ఎన్నో ర్యాంకులు సాధించి ఉన్నాయంటే ఆ ఘనత విశాఖ ప్రజలు, వివిధ సంస్థలు, ఆర్.డబ్ల్యూ.ఎ.ఎస్., మహిళా సంఘాలు సహకారం వల్లనే సాధ్యమైనదని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించి, గుడ్డ సంచులు ఉపయోగించాలని

సూచించారు. ఎస్.ఎం.ఎస్, వాట్సాప్ ల ద్వారా, స్వచ్ఛ భారత్ పై సమాచారం పంపిన వారికి, నిమిషం పాటు ప్రసంగించిన స్కూలు పిల్లలకు, డ్రాయింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహించి వారిలో పోటీతత్వం పెంపొందించి బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పరిశుభ్రతపై 8 ఆర్.టి.సి. బస్ డిపోలను పరిశీలించగా అందులో విశాఖపట్నం, వాల్తేరు, మధురవాడ, గాజువాక డిపోలను ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరిగినది. హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ జివిఎంసి సౌజన్యంతో ప్రతి సంవత్సరము స్వచ్ఛభారత్ పక్వాడ నిర్వహించడం జరుగుతుందని, జివిఎంసి భాగస్వామితో స్వచ్ఛభారత్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, పలుచోట్ల ప్రజా మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందని, తడి-పొడి మరియు ప్రమాధకరమైన వ్యర్ధాలను వేరువేరుగా ప్రజలు ఇవ్వడం కొరకు 30 వేల మూడు రంగుల చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి చెప్పి ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను వాడాలని ఉద్దేశ్యంతో వాటిని పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు స్వచ్ఛత పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు ఎ.వి.రమణి, డా. వి. సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణయం చారిత్రాత్మకం



విజయవాడ: అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రూ.8 లక్షలలోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి వర్తిస్తుందన్నారు. ఉద్యోగ నియామకాల్లో కేంద్ర నిబంధనలను మార్పులు చేశారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై గత ప్రభుత్వం గందరగోళం సృష్టించిందన్నారు. గత ప్రభుత్వ తీర్మానాలపై కేంద్రం లేఖలు రాసినా చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. కాపులను చంద్రబాబు ఏ విధంగా మోసం చేశారో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉదాహరణ అన్నారు. ''బీసీ ఎఫ్ కేటగిరీ అని, మళ్లీ ఈడబ్ల్యూఎస్‌లో 5 శాతం పేరుతో రెండు తీర్మానాలు చేశారు. చంద్రబాబు గతంలో కాపులను మోసం చేసేలా తీర్మానం చేశారు. చంద్రబాబు దృష్టిలో కాపులు బీసీలా? ఓసీలా అర్థం కాని పరిస్థితి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో చంద్రబాబు ఓటు బ్యాంకు రాజకీయాలతో కాపులు నష్టపోయారని.. కులాల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా బాబు వ్యవహరించారని కన్నబాబు దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన జీవోతో కాపులతోపాటు అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు అమలుచేస్తామన్నారు.

## పరీక్షల షెడ్యూల్‌లో మళ్లీ మార్పు

దిల్లీ: జేఈఈ (మెయిన్) నాలుగో విడత పరీక్షల తేదీల్లో మార్పులు జరిగాయి. ఈ పరీక్షలను ఆగస్టు 26, 27, 31బీ సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నిర్వహిస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. జేఈఈ మెయిన్ నాలుగో సెషన్ దరఖాస్తుల గడువును కూడా ఈ నెల 20 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు ఇప్పటికే 7.32 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారని, విద్యార్థుల నుంచి వచ్చిన డిమాండ్లను దృష్టిలో ఉంచుకొని ఈ మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. మూడు, నాలుగు విడతల జేఈఈ మెయిన్ పరీక్షల మధ్య నాలుగు వారాల వ్యవధి ఇవ్వాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) డీజీకి సూచించినట్లు మంత్రి తెలిపారు.

గత ఏప్రిల్‌లో జరగాల్సిన జేఈఈ (మెయిన్) మూడో విడత పరీక్షల్లో ఎన్‌టీఏ స్వల్ప మార్పులు చేసినట్లు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 27 నుంచి ఆగస్టు 2 వరకు మూడో విడత పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. అయితే, మే నెలలో జరగాల్సిన నాలుగో దశ పరీక్షలను ఆగస్టు నెలాఖరు నుంచి నిర్వహించాలని తాజాగా నిర్ణయించింది.

# చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల బకాయిలను వెంటనే పరిష్కరించాలి

మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : పెండింగ్ లో ఉన్న చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల బకాయిలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ఆదేశించారు. మంత్రి సమక్షంలో ఆయన నివాసంలో జ్యూట్ మిల్ యాజమాన్యం, కార్మిక సంఘాలు భేటీ అయ్యాయి. జ్యూట్ మిల్ మూసివేసిన తర్వాత యాజమాన్యం తమ సమస్యలు పరిష్కరించలేదని కార్మిక సంఘాలు మంత్రి దృష్టికి తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా 4273 మంది కార్మికులకు 32కోట్లు చెల్లించామని పెండింగ్ బకాయిలు త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల డిమాండ్లలో ముఖ్యంగా.. సర్వీసులో మృతి చెందిన కార్మికుల భార్యలకు ఐదు వేలు పరిహారం చెల్లించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని.వీటిని వెంటనే చెల్లించాలని కోరారు. 2019లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం కార్మికులందరికీ పెండింగ్ బకాయిలు చెల్లించాలనీ. మారుపేర్లతో ఉన్న కార్మికుల గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్ చెల్లించాలని. రిటైరయిన కార్మికులకు పెన్షన్ వచ్చేందుకు 10-%ఐ% ఫారంపై సంతకాలు చేయటానికి యాజమాన్యం సిబ్బందిని నియమించాలని. రిటైరయిన కార్మికులు పెట్టుకున్న పీఎఫ్ సర్వీసులో ఉన్న కార్మికుల పీఎఫ్ కూడా చెల్లించాలని. పీఎఫ్ ఆఫీస్ వారు అడిగిన బ్రేక్ ఆఫ్ సర్వీస్ వివరాలు పీఎఫ్ ఆఫీస్ కు యాజమాన్యం పంపించాలని. ఈ డిమాండ్లలో 210 మంది స్పెషల్ బదిలీ, అప్రెంటీస్ ఉద్యోగుల పూర్తి బకాయిలు జూలై 31లోపు.మిగిలిన బకాయలను మొత్తంగా ఆగస్టు15లోపు చెల్లిస్తామని జ్యూట్ మిల్ యాజమాన్యం మంత్రి ఎదుట హామీ ఇచ్చారు. కార్మికుల బకాయిల చెల్లింపులో పరిష్కారంలో ఎటువంటి అలసత్వం చేయొద్దని.. హామీ ఇచ్చిన మేరకు ఆగస్టు 15కి బకాయిలు చెల్లించాలని మిల్ యాజమాన్యానికి మంత్రి సూచించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జ్యూట్ మిల్ కార్మికుల బకాయిలను పూర్తిగా చెల్లించాలని సీఎం జగన్ ఆదేశించారని.మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సమావేశంలో మిల్ యాజమాన్యం కేకే భజౌరియా, కాంగ్రెస్ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, టీఎన్ టీయూసీ, ఐఎన్ టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు కృష్ణా, గోదావరి బోర్డుల గెజిట్ నోటిఫికేషన్లు



దిల్లీ: కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల పరిధిపై కేంద్ర జల్‌శక్తి శాఖ రేపు గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేయనుంది. తెలుగు రాష్ట్రాల జలవివాదం నేపథ్యంతో గెజిట్లకు ప్రాధాన్యమేర్పడింది. రేపు మధ్యాహ్నం 1.30 గంటలకు కేంద్రం గెజిట్లు విడుదల చేయనున్నట్లు సమాచారం. గెజిట్లలో ప్రాజెక్టుల పరిపాలన, నియంత్రణ, నిర్వహణ అంశాలు పొందుపర్చారు. 2014 పునర్విభజన చట్టం ప్రకారం కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) పరిధిని నిర్దేశిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉన్నా అసాధారణంగా ఏడేళ్లపాటు ఆలస్యమైంది. కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పరిధి నిర్దేశించేందుకు 2020 అక్టోబరు 6న రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర జల్‌శక్తి మంత్రితో కూడిన అపెక్స్ కమిటీ సమావేశమైనప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం బోర్డుల పరిధి నిర్దేశించే అధికారం కేంద్రానికి ఉంటుందని జల్‌శక్తి శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం నేపథ్యంలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల పరిధిపై కేంద్ర జల్‌శక్తి శాఖ రేపు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ పై హర్షం వ్యక్తం చేసిన కె.కె.రాజు



సీతమ్మధార : అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు జివో ఇచ్చిన ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఈ క్రమంలో అగ్రవర్ణాల లో ఉన్నటువంటి నిరుపేదలైన కుటుంబాలను కూడా ఆదుకోవాలని సదుద్దేశంతో వారికి 10 శాతం రిజర్వేషన్ లను విద్యతో పాటు ఉద్యోగాలలోనూ అవకాశం కల్పించడం చాలా హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.

# వైద్యరంగంలో పరిశోధనలు కీలకం

## - యువ వైద్యులకు మార్గదర్శకంగా నిలుస్తాయి



విశాఖపట్నం : వైద్య రంగంలో పరిశోధనలు కీలకంగా నిలుస్తాయని ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ రఘు రామారావు అన్నారు. గురువారం ఉదయం ఎస్ఆర్ఎ ఇనినిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, అనీల్ నీరుకొండ హాస్పిటల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్లినికల్ ట్రయల్స్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువ వైద్యులకు ఇవి మార్గ దర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా డిపార్ట్ మెంట్ ఆఫ్ క్లినికల్ ట్రయల్స్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. యువత పరిశోధనలవైపు ఆసక్తి చూపాలని సూచించారు. కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రఘునాథ రావు మాట్లాడుతూ క్లినికల్ రీసెర్చ్, క్లినికల్ ప్రాక్టీస్ ను అనుసంధానించడం ఆవశ్యకతను వివరించారు. ఆంధ్రమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి సుధాకర్ ప్రసంగించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు, సిఓఓ, ఆ ఎంఎస్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, ఏఎన్ఏడిలెనె ప్రిన్సిపాల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ సెమిష్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

## రికార్డు సమయంలో ఫలితాలు



పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సరం మెదటి సెమిష్టర్ పరీక్ష ఫలితాలను రికార్డు సమయంలో విడుదల చేస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో పరీక్షల ఫలితాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం నాలుగు రోజుల్లో పరీక్షల ఫలితాలను అందించడం జరిగిందన్నారు.

ఈ నెల 12వ తేదీన పరీక్షలు ముగిసాయని, కేవలం నాలుగు రోజుల్లో మూల్యాంకనం పూర్తిచేసి ఫలితాలను అందించడం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయం చరిత్రలో తొలిసారిగా అత్యంత తక్కువ సమయంలో పరీక్షల ఫలితాలను అందించడం సాధ్యపడిందన్నారు. ఇదే విధానాన్ని భవిష్యత్తులో వర్సిటీలో అన్ని పరీక్షలకు అమలు జరుపుతామన్నారు. పరీక్షలు ముగిసిన వారం రోజుల్లోనే అన్ని పరీక్షల ఫలితాలను విడుదల చేసే దిశగా వ్యవస్థను రూపొందించడం జరుగుతోందన్నారు.

ఫలితాల విడుదల కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పీజీ పరీక్షల డీన్ ఆచార్య జి.రవీంద్ర బాబు, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ, ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్ ఎనలటిక్స్ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్

## గీతం సదస్సులో నిపుణుల వెల్లడి

సాగర్‌నగర్ : వాణిజ్యపరమైన అవసరాలను ఖచ్చితమైన అంచనా వేయడానికి బిజినెస్ ఎనలటిక్స్ నిపుణుల అవసరం ఉందని ప్రపంచ వ్యాప్తంగా ఎనలటిక్స్‌లో నైపుణ్యం ఉన్నవారికి డిమాండ్ పెరుగుతోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బిజినెస్ ఎనలటిక్స్ మరియు ఫిన్‌టెక్ విభాగం గురువారం తేది:15-07-2021న నిర్వహించిన జాతీయ స్థాయి వెబ్‌నార్‌లో నిపుణులు పేర్కొన్నారు. వెబ్‌నార్‌లో పాల్గొన్న అబ్‌ఇన్‌బేవ్ గ్లోబల్ డైరక్టర్ ప్రీతం దత్తా మాట్లాడుతూ ఉత్పాదక రంగంలో ఎనలటిక్స్ పైనే వ్యాపార లావాదేవీలు ఆధారపడుతున్నాయని తెలిపారు. కినాక్సిస్ సర్వీస్ డెలివరీ మేనేజర్ ఆషిష్ నియోగీ, పారిశ్రామిక నిపుణులు యామినీ గుప్తా డాక్టర్ ఈషన్ అహ్లూవాలియా, టి.ఆర్.శ్రీధర్ తదితరులు ప్రసంగించారు. గీతం విశాఖ ప్రాంగణంతో పాటు హైదరాబాద్, బెంగళూరులకు చెందిన బిజినెస్ స్కూల్స్ పరిశోధకలు, అధ్యాపకులు పాల్గొన్న ఈ వెబ్‌నార్‌ను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తదితరులు ప్రసంగించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బిజినెస్ ఎనలటిక్స్ మరియు ఫిన్‌టెక్ విభాగం అధిపతి డాక్టర్ రితేష్ కుమార్ దూబే మాట్లాడుతూ బిజినెస్ ఎనలటిక్స్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా బిబిఏ బిజినెస్ ఎనలటిక్స్ కోర్సును ప్రారంభించినట్లు తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com